

నూకాంబిక ఆలయానికి భక్తుల తాకిడి



బాలాలయంలో నూకాంబిక అమ్మవారు

అనకాపల్లి నూకాంబిక అమ్మవారి ఆలయానికి ఆదివారం భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. అర్చకుల ఉదయం ఆరు గంటలకు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు దర్శనం కల్పించారు. అమ్మవారిని దర్శించుకున్న భక్తుల్లో ఎక్కువ మంది భవానీ మాలధారకులు వున్నారు. బాలాలయంలో అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. భవాని మాలధారణ భక్తులు కూడా అధికసంఖ్యలో తరలివచ్చారు.

- అనకాపల్లి టౌన్/ ఆంధ్రజ్యోతి



అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు



లలితా చండీదేవి అవతారంలో భక్తులకు దర్శనమిస్తున్న దుర్గాదేవి

చండీదేవి అవతారంలో దుర్గామాత

చోడవరం, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా స్థానిక పాతబస్టాండ్ ఆవరణలోని దుర్గగుడిలో అమ్మవారు ఆదివారం లలితా చండీదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారి పలువురు భక్తులు దర్శించుకుని పూజలు చేశారు.

నెరవేరని ప్రభుత్వ లక్ష్యం

- పాత మునిసిపల్ ఆఫీసు పైఅంతస్థులో రూ.5 లక్షలతో భవనం సిద్ధం
- అన్ని వసతులు కల్పన
- నెల రోజులుగా డీడీవో ఇక్కడ నుంచే సేవలు
- తరలిరాని డీఎల్‌పీవో, ఏపీడీలు
- పాత కార్యాలయాల నుంచే విధులు

ఒకే చోట డీడీవో, డీఎల్‌పీవో, ఏపీడీ కార్యాలయాలు ఉండాలని నిర్ణయం



మరమ్మతులు చేసి డీడీవో కార్యాలయం కోసం సిద్ధం చేసిన పాత మునిసిపల్ కార్యాలయ భవనం

నర్సీపట్నం, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి):

పాత మునిసిపల్ ఆఫీసు పైఅంతస్థులో ఒకే చోట డివిజన్ అభివృద్ధి అధికారి, డీఎల్‌పీవో, ఏపీడీ కార్యాలయాల కోసం రూ.5 లక్షల వ్యయంతో అన్ని హంగులతో భవనం సిద్ధం చేశారు. అయితే డివిజనల్ అభివృద్ధి అధికారి కార్యాలయం ఒక్కటే ఇక్కడికి తరలిరాగా, డీఎల్‌పీవో, ఎన్‌ఆర్‌జీఎస్ సహాయ ప్రాజెక్ట్ అధికారి కార్యాలయాలు మాత్రం తరలిరాలేదు. అవి ఇంకా పాత కార్యాలయాల భవనాల నుంచే పనులు చేస్తున్నారు. గ్రామీణ ప్రజలకు ప్రభుత్వ సేవలు సులభతరం చేయడానికి, పరిపాలనా సౌలభ్యం కోసం మూడు డివిజనల్ కార్యాలయాలు ఒక చోట ఉండాలని ప్రభుత్వం భావించినా ప్రస్తుతం అది నెరవేరలేదు.

గ్రామీణ ఉపాధి హామీ పథకం అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్, డివిజన్ పంచాయతీ అధికారి, డివిజనల్ అభివృద్ధి అధికారి కార్యాలయాలు ఒక చోట ఏర్పాటు చేయడానికి 26వ వార్డులో ఉన్న పాత మునిసిపల్ కార్యాలయం పై అంతస్థులో డివిజనల్ అభివృద్ధి అధికారి కార్యాలయ భవనం సిద్ధం చేశారు. ఇందులోనే డీఎల్‌పీవో, ఉపాధిహామీ పథకం ఏపీడీకి ప్రత్యేకంగా క్యాబిన్లు ఏర్పాటు చేయాలని జిల్లా అధికారులు భావించారు. జిల్లా పరిషత్ సీఈవో మే నెలలో పాత మునిసిపల్ ఆఫీసు భవనాన్ని సందర్శించి ఇక్కడ మూడు ఆఫీసులు ఏర్పాటు చేయడానికి అంగీకరించారు. భవనం మరమ్మతులకు రూ.5 లక్షలు నిధులు మంజూరు చేశారు. ఈ నిధులతో భవనం మరమ్మతులు, రంగులు, మూడు ఆఫీసులకు ఏసీలు, ఫర్నిచర్, మరుగుదొడ్లు, తాగునీటి సదుపాయం కల్పించారు. నెల రోజులుగా ఇక్కడి నుంచే డీడీవో నాగలక్ష్మి పని చేస్తున్నారు.



డీఎల్‌పీవో, ఏపీడీ కార్యాలయాల కోసం సిద్ధం చేసిన క్యాబిన్లు

కొత్త కార్యాలయాలకు ఎప్పుడు వస్తారో..

డీఎల్‌పీవో కార్యాలయం బలిఘట్టంలో పాత పంచాయతీ ఆవరణలో ఉంది. మండల పరిషత్ కార్యాలయం ఆవరణలోని ఏపీవో కార్యాలయంలో ఒక గదిలో ఏపీడీ ఉంటున్నారు. డివిజనల్ అభివృద్ధి అధికారి(డీడీవో) కంట్రోల్‌లో డీఎల్‌పీవో, ఏపీడీలు పని చేయాల్సి ఉంది. మూడు డివిజనల్ కార్యాలయాలు ఒకే సముదాయంలో ఉంటే ప్రభుత్వ సేవలు ప్రజలకు మరింత అందుబాటులోకి వస్తాయి. డీఎల్‌పీవో, ఏపీడీలు కూడా తయారు చేసిన డీడీవో కార్యాలయం నుంచి విధులు నిర్వహించాలని గ్రామీణ ప్రజలు కోరుతున్నారు. దీనిపై డీఎల్‌పీవో మూర్తిని వివరణ కోరగా ఉన్నతాధికారులు తమకు ఇంకా ఏమీ చెప్పలేదని, అందుకనే ఆగామని తెలిపారు.

గౌరీపట్నం రూట్లో ట్రాఫిక్ కష్టాలు

ఇరుకు రహదారి కావడంతో ఎక్కడపడితే అక్కడ నిలిచిపోతున్న వాహనాలు

- విజయరామరాజుపేట కాజ్‌వే పునరుద్ధరణ అయ్యే వరకు తప్పని ఇక్కట్లు



గౌరీపట్నం మార్గంలో నిలిచిపోయిన వాహనాలు

చోడవరం, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): భీమునిపట్నం- నర్సీపట్నం రోడ్డులో బుచ్చెయ్యపేట మండలం విజయరామరాజుపేట వద్ద తాచేరు గెడ్డపై కాజ్‌వేను ఇంకా పునరుద్ధరించకపోవడంతో మండలంలోని గౌరీపట్నం మార్గంలో ట్రాఫిక్ కష్టాలు కొనసాగుతున్నాయి. గత నెల మూడో వారంలో కాజ్‌వే కొట్టుకుపోగా, వడ్డాది వైపు నుంచి చోడవరం వచ్చే వాహనాలు గౌరీపట్నం మీదుగా రావాల్సి వస్తున్నది. అలాగే చోడవరం వైపు నుంచి పాడేరు, హుకుంపేట, పెదబయలు, ముంచంగిపుట్టు ప్రాంతాలకు వెళ్లే వాహనదారులు చీడికాడ మీదుగా వెళ్లాలంటే ఎక్కువ దూరం, అధిక సమయం ప్రయాణించాల్సి వస్తున్నది. దీంతో ... మిగతా 6వ పేజీలో

చురుగ్గా తాచేరు కాజ్‌వే పునరుద్ధరణ పనులు

బుచ్చెయ్యపేట, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): మండలంలోని విజయరామరాజుపేట వద్ద తాచేరు నదిపై కాజ్‌వే పునరుద్ధరణ పనులు చురుగ్గా జరుగుతున్నాయి. ఎక్స్‌కవేటర్, క్రేన్ల సాయంతో సిమెంట్ తూరలను ఒక్కొక్కటిగా గెడ్డలో పేరుస్తూ, వాటిపై గ్రావెల్ వేసి రోలింగ్ చేసున్నారు. నదిలో నీటి ప్రవాహం ఉధృతంగానే ఉన్నప్పటికీ కాజ్‌వే పునరుద్ధరణ పనులను శరవేగంగా చేస్తున్నట్టు అధికారులు చెబుతున్నారు. వర్షాలు కురవకపోతే వీలైనంత త్వరగా పనులు పూర్తిచేసి, వాహనాల రాకపోకలకు కాజ్‌వేను సిద్ధం చేస్తామని పేర్కొన్నారు.



విజయరామరాజుపేట వద్ద తాచేరు నదిపై కాజ్‌వే పునరుద్ధరణ పనులు చేస్తున్న దృశ్యం

స్వచ్ఛతా నహీ సేవా

రావికమతంలో అధ్వానంగా పారిశుధ్యం

- ఆవాసాల పక్కనే అనధికార డంపింగ్ యార్డు
- చెత్తాచెదారం కుళ్లిపోయి దుర్వాసన
- పందులు, దోమలు, ఈగల బెడదతో స్థానికులు ఇక్కట్లు



తహశీల్దారు కార్యాలయానికి చేరువులో అనధికార డంపింగ్ యార్డులో పేరుకుపోయిన చెత్తాచెదారం

రావికమతం, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో 'స్వచ్ఛతా హీ సేవా' నిర్వహణ మొక్కుబడిగా సాగుతున్నది. ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలు, రహదారుల పక్కన పిచ్చిమొక్కలు పీకేసి, చెత్తాచెదారాన్ని తొలిస్తున్నారు. కానీ పంచాయతీలో జన ఆవాసాల మధ్య కొనసాగుతున్న డంపింగ్ యార్డు గురించి మాత్రం ఎవరూ పట్టించుకోవడంలేదు. ఈ నెల 15వ తేదీ నుంచి అక్టోబరు రెండో తేదీ వరకు అన్ని గ్రామాల్లో ప్రజల భాగస్వామ్యంతో 'స్వచ్ఛతా హీ సేవా' కార్యక్రమాలను నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించిన విషయం తెలిసిందే. వీధుల్లో, ఖాళీ స్థలాల్లో పేరుకు పోయిన చెత్తాచెదారం తొలగింపజేయాలన్నది ప్రభుత్వం ఉద్దేశం. ఇందులో భాగంగా శనివారం ఎంపీడీవో మహేశ్ ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో తుప్పల తొలగించి, చెత్తాచెదారాన్ని సేకరించారు. కానీ ప్రధాన మైన తహశీల్దారు కార్యాలయం, ఎస్సీ కాలనీ మధ్యన వున్న అనధికార డంపింగ్ యార్డులో చెత్తను తొలగించడానికి ఎటువంటి చర్యలు చేపట్టలేదు. గ్రామంలోని వీధుల్లో సేకరించిన చెత్తను పారిశుధ్య సిబ్బంది రోజూ ఇక్కడ పడేస్తున్నారు. వర్షాలకు కుళ్లిపోయి తీవ్ర దుర్వాసన వస్తున్నది. పందులు, కుక్కలు, దోమలు, ఈగలకు ఇది ఆవాసంగా మారి, పరిస్థితి మరింత దుర్భరంగా తయారైంది. ఇక్కడ చెత్త వేయవద్దని పంచాయతీ అధికారులకు పలుమార్లు చెప్పినా.. స్థల సమస్య వుందంటూ పట్టించుకోవడంలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. కాగా చెత్త సమస్యపై పంచాయతీ కార్యదర్శి కృష్ణమోహన్‌ను 'ఆంధ్రజ్యోతి' వివరణ కోరగా.. ఇక్కడ డంపింగ్ యార్డుకు స్థల సమస్య చాలా కాలం నుంచి వుందని, దీంతో తహశీల్దారు కార్యాలయం సమీపంలోని ఖాళీ స్థలంలో చెత్తను పడేయాల్సి వస్తున్నదని అన్నారు. ఇక్కడ చెత్త వేయడం వల్ల ఎస్సీ కాలనీ వాసులతోపాటు ఈ మార్గంలో రాకపోకలు సాగించే వారు ఇబ్బంది పడడం వాస్తవమేనన్నారు. డంపింగ్ యార్డులకు స్థల సమస్య త్వరలోనే తీరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

సప్పరం వాహనంపై ఊరేగిన ఉపమాక వెంకన్న

నక్కపల్లి, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఉపమాక క్షేత్రంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీవారి తిరువీధి సేవలు ఘనంగా జరుగుతున్నాయి. ఆదివారం ఉదయం కొండ పైన, దిగువన వున్న ఆలయాల్లో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సప్పరం వాహనంపై ఉభయదేవేరులతో కూడిన స్వామివారిని అలంకరించి మాడవీధుల్లో ఊరేగించారు. భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. సాయంత్రం ఆలయంలో ప్రత్యేక పూజలు, అర్చనల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో ఆలయ ప్రధానార్చకులు ప్రసాదాచార్యులు, అర్చకులు సంకర్షణపల్లి కృష్ణమాచార్యులు, పీసపాటి శేషాచార్యులు, భాగవతం సాయిగోపాలాచార్యులు,నండూరి రాజ గోపాలాచార్యులు పాల్గొన్నారు.





సప్పరం వాహనంపై ఊరేగుతున్న ఉపమాక వెంకన్న (ఇన్‌సెట్‌లో) ఉభయ దేవేరులతో శ్రీవారు

రోడ్డు ప్రమాదంలో నేవీ ఉద్యోగి మృతి



సంఘటన స్థలంలో మృతిచెందిన రఘురామిరెడ్డి

ఎలమంచిలి, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): జాతీయ రహదారిపై మండలంలోని పులపర్తి జంక్షన్ వద్ద ఆదివారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో నేవీ ఉద్యోగి మృతిచెందారు. ఈ సంఘటనకు ... మిగతా 6వ పేజీలో

దోసలపాడులో విషాదం

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు భవానీ మాలధారులు దుర్మరణం

- పాదయాత్రగా విజయవాడ వెళుతుండగా నల్లజర్ల వద్ద ఘటన

-వార్త మెయిన్ ఎడిషన్‌లో

రహదారుణం!



డి.సురవరం వద్ద రోడ్డుపై భారీ గొయ్యిలో నీరు చేరి చెరువును తలపిస్తున్న దృశ్యం



ఎం.కోటపాడు వద్ద ఛిద్రమైన రహదారి

- అధ్వానంగా వడ్డాది- తాటిపర్తి రోడ్డు
- భారీ గోతులతో వాహనదారుల అవస్థలు
- అభివృద్ధి పనులను మధ్యలో వదిలేసిన కాంట్రాక్టర్

మాడుగుల రూరల్, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి):

బుచ్చెయ్యపేట మండలంవడ్డాది జంక్షన్ నుంచి మాడుగుల మండలం తాటిపర్తి వరకు ఆర్‌అండ్‌బీ రహదారి దారుణంగా ఉంది. పలుచోట్ల భారీ గోతులతో ప్రమాదకరంగా తయారైంది. ఈ మార్గంలో ప్రయాణించే వాహన చోదకులు అవస్థలు పడుతున్నారు.

వడ్డాది జంక్షన్- తాటిపర్తి రోడ్డులో వడ్డాది- ముకుందపురం, కేజేపురం- ఎం.కోటపాడు మధ్య, డి.సురవరం, ఎం.కోడూరు, కాశీపురం గ్రామాల వద్ద తారురోడ్డు పూర్తిగా గోతులు పడింది. వర్షాలతో మరింత ఛిద్రంగా తయారైంది. వాహనాల రాకపోకలతో గోతులు మరింత పెద్దవయ్యాయి. వర్షం కురిస్తే వర్షం నీరు నిలిచిపోయి కుంటలను తలపిస్తున్నాయి. ఏ గొయ్యి ... మిగతా 6వ పేజీలో



ముగ్గురమ్మలతో అమ్మవారి ప్రధాన ఘటాల ఊరేగింపు... (ఇన్‌సెట్‌లో) బోనాల ఊరేగింపుతో కిక్కిరిసిపోయిన రహదారి

బోనమెత్తిన ఉపమాక

కిక్కిరిసిపోయిన పురవీధులు.. వందలాదిగా తరలివచ్చిన భక్తులు

నక్కపల్లి, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఉపమాక గ్రామంలో శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా దుర్గా భవానీ పీఠం ఆధ్వర్యంలో బోనాల జాతర కన్నులపండువగా సాగింది. వందల సంఖ్యలో భవానీ దీక్షాపరులు, మహిళా భక్తులు తరలివచ్చారు. మహిళలు తమ శిరస్సుపై నైవేద్యాలతో నిండిన అమ్మవారి బోనాలను శిరస్సుపై ధరించి ఊరేగారు. ముగ్గురమ్మలకు ప్రతీకగా ఈ సారి మూడు ప్రధాన ఘటాలతో కలిసి బోనాల జాతర జరిగింది. డీ లక్ష్మి, టీ శాంతి, ఎం.గణేశ్వరి ప్రధాన ఘటాలను ధరించారు. ఉపమాక దుర్గా భవానీ పీఠం గురుభవానీలు దవరసింగి రాంబాబు, కొప్పిశెట్టి సత్యనారాయణ పర్యవేక్షణలో నిర్వహించిన బోనాల సంబరం ఆద్యంతం భక్తులను పులకింపజేసింది. భవానీ దీక్షా పరులు చెప్పిన శరణు ఘోష, నృత్యాలు భక్తులను తన్మయత్వానికి గురి చేశాయి. అనంతరం ఉపమాక కామాక్షి అమ్మవారి ఆలయం వద్ద బోనాలను సమర్పించారు. తదుపరి దుర్గాభవానీ పీఠం వద్ద వందలాది మందికి అన్న ప్రసాదాలు పంపిణీ చేశారు.

ఘనంగా దుర్గాదేవి సారె ఊరేగింపు



అడ్డరోడ్డు తిమ్మాపురంలో సారెను ఊరేగిస్తున్న భక్తులు

ఎస్.రాయవరం, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అడ్డరోడ్డు తిమ్మాపురంలో ఆదివారం దుర్గాదేవి అమ్మవారి సారె ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. గ్రామస్థులు పలు రకాల పండి వంటకాలు, మిఠాయిలు తీసుకువెళ్లి స్థానిక నూకాంబిక అమ్మవారి ఆలయం వద్ద మండపంలో ప్రతిష్ఠించిన దుర్గాదేవికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నేత్రపర్వంగా వెంకన్న తిరువీధి సేవలు



మాఢవీధుల్లో శ్రీవారి తిరువీధి సేవ

నక్కపల్లి, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఉపమాక క్షేత్రంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీవారి తిరువీధి సేవలు ఘనంగా జరుగుతున్నాయి. ఆదివారం ఉదయం కొండపైన, దిగువన వున్న ఆలయాల్లో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సప్పరం వాహనంపై ఉభయదేవేరులతో కూడిన స్వామివారిని అలంకరించి మాఢవీధుల్లో ఊరేగించారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.సాయంత్రం ఆలయంలో ప్రత్యేక పూజలు అర్చనలు అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ ప్రధానార్చకులు ప్రసాదాచార్యులు, అర్చకులు సంకర్షణపల్లి కృష్ణమాచార్యులు, పీసపాటి శేషాచార్యులు, భాగవతం సాయిగోపాలాచార్యులు, నందూరి రాజ గోపాలాచార్యులు పాల్గొన్నారు.

యూనివర్సల్ వాకర్స్ క్లబ్ నూతన కార్యవర్గం



యూనివర్సల్ వాకర్స్ క్లబ్ నూతన కార్యవర్గ ప్రతినిధులు

పాయకరావుపేట, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): పాయకరావుపేట యూనివర్సల్ వాకర్స్ క్లబ్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. ఆదివారం తుని సిటీ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా గవర్నర్ సప్పా నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన వాకర్స్ ఇంటర్నేషనల్ మూడో కేబినెట్ సమావేశంలో తూర్పుగోదావరి జిల్లా కో-ఆర్డినేటర్, ఇంటర్నేషనల్ గవర్నర్ ఎం.ప్రభావతి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాయకరావుపేట యూనివర్సల్ వాకర్స్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు. క్లబ్ గౌరవాధ్యక్షులుగా గూటూరు శ్రీనివాసరావు, అధ్యక్షుడిగా జగతా శ్రీనివాసరావు, కార్యదర్శిగా పీఆర్‌కే.వర్మ, కోశాధికారిగా నల్లల చలపతిరావు ఎన్నికైనట్టు జిల్లా గవర్నర్ సప్పా నాగేశ్వరరావు ప్రకటించారు. అనంతరం నూతన కార్యవర్గానికి సభ్యులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ క్లబ్ సభ్యులు రాజాన ఆదినారాయణ, వాసం వెంకట సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా భగత్‌సింగ్ జయంతి



భగత్‌సింగ్ విగ్రహం వద్ద ప్రజా సంఘాల నివాళి

అచ్యుతాపురం, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి) : భగత్‌సింగ్ జయంతిని మండలంలోని మోసయ్యపేటలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన విగ్రహానికి పలువురు పూల మాల వేసి నివాళులర్పించారు. స్వాతంత్ర్యం కోసం భగత్‌సింగ్ చేసిన పోరాటాన్ని వారు వివరించారు. ప్రజా సంఘాల నాయకులు కె.సోమినాయుడు, యు.రామకృష్ణ అప్పారావు, తాతారావు, శివ, ప్రకాశ్, ప్రసాద్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

'సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించండి'

మునగపాక, సెప్టెంబర్ 28 (ఆంధ్రజ్యోతి) : వైసీపీ పాలనలో అన్ని రంగాల్లో వెనుకబడిన రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కూటమి పాలన సాగుతోందని టీడీపీ మండల అధ్యక్షుడు పెంటకోట విజయ్ అన్నారు. ఇక్కడి పార్టీ కార్యాలయంలో ఆదివారం ఐదు గ్రామాల కార్యకర్తలతో ఏర్పాటైన సమావేశంలో నిర్వహించారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ మాట్లాడుతూ స్కిల్ డెవలెప్ మెంట్‌కు సంబంధించి వర్క్ ఫమ్ హోమ్‌గా ఉపాధి కల్పించేందుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్టు చెప్పారు.

ఎక్కడి చెత్త అక్కడే..!

కుప్పలుగా పేరుకుపోతున్న చెత్తాచెదారం
దుర్వాసనను భరించలేకపోతున్న జనం
దోమల స్వైరవిహారం.. వ్యాధుల భయం
కనీసం పట్టించుకోని అధికార గణం

పాయకరావుపేట, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): మేజరు పంచాయతీలో చెత్త కుప్పలు కుప్పలుగా దర్శనమిస్తోంది. ఎక్కడ చెత్త అక్కడే పేరుకుపోతోంది. పారిశుధ్యం మెరుగు కోసం అధికారులు స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర తదితర కార్యక్రమాలు తరచూ నిర్వహిస్తున్నా,



కంటోన్మెంట్ ఏరియాలో తొలగించకుండా వదిలేసిన చెత్త కుప్పలు

అవన్నీ ప్రచారానికే పరిమితమవుతున్నాయి. దీంతో పట్టణంలో పలుచోట్ల నిత్యం చెత్తకుప్పలు పేరుకుపోతున్నాయి. పంచాయతీ కార్యాలయం వున్న రహదారిలోనే చెత్త కుప్పలు దర్శనమిస్తుండడం ఇందుకు నిదర్శనం.

సుమారు 30 వేల జనాభా ఉన్న పాయకరావుపేట మేజర్ పంచాయతీలోని 20 వార్డుల్లో చెత్త సేకరణ, కాలువలు శుభ్రం చేసేందుకు ప్రజారోగ్య విభాగంలో సుమారు వంద మంది విధులు నిర్వరిస్తున్నారు. అయితే సరైన పర్యవేక్షణ లేక మెయిన్ రోడ్డు తప్పించి మిగిలిన ప్రాంతాల్లో తూతూమంత్రంగా పనులు జరుగుతుండడంతో పట్టణంలోని పలు కాలనీల్లో రోజుల తరబడి చెత్తను తరలించక పారిశుధ్య సమస్య తలెత్తుతోంది.



పంచాయతీ కార్యాలయం సమీపంలోనే పేరుకుపోయిన చెత్త కుప్పలు

దీనికితోడు చెత్త కుప్పలను పందులు, కుక్కలు చిందర చేస్తుండడం, పట్టణంలో సరైన డ్రెయినేజీ వ్యవస్థ లేదు. పంచాయతీ కాలువల్లో మురికినీరు ఎక్కడికక్కడ నిలిచిపోతోంది. భరించలేని దుర్వాసన వెదజల్లుతుండడంతో పాటు దోమలతో ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. పట్టణంలో పంచాయతీ కార్యాలయం సమీపంలో చెత్త కుప్పలు దర్శనమిస్తున్నాయంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇక పలు కాలనీల్లో సరైన డ్రెయినేజీలులేక ఇళ్ళ మధ్య ఖాళీ స్థలాల్లో మురుగు నీరు, చెత్త పేరుకుపోయి సమీప నివాసితులు నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు స్పందించి పట్టణంలో పారిశుధ్యం మెరుగుకు తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

మధుర గళంతో ప్రజల గుండెల్లో గూడు

▸▸ ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం వర్ధంతి సందర్భంగా కీర్తించిన వక్తలు ▸▸ ఆకట్టుకున్న సంగీత విభావరి

ఎలమంచిలి, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి) : గాత్రమాధుర్యంతో ప్రజల మదిలో చెరగని ముద్ర వేసుకున్న గొప్ప గాయకుడు పద్మ విభూషణ్ ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం అని మాజీ ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు అన్నారు. పట్టణంలోని గురవప్ప కల్యాణ మండపంలో ఆదివారం బాలసుబ్రహ్మణ్యం వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి చలపతిరావు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ బాలసుబ్రహ్మణ్యం ఎందరో గాయకులను తయారు చేసి చిత్రపరిశ్రమకు అందించారని కొనియాడారు. అనంతరం ప్రారంభమైన సంగీత విభావరి అందరినీ ఆకట్టుకుంది. గాయనీ, గాయకులు చక్కని మాటలు పాటి అందరి ప్రశంసలు అందుకున్నారు. కిర్లంపల్లి మల్లేశ్వరరావు, మత్తుర్తి రామారావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు బొద్దపు శ్రీను, టీడీపీ జిల్లా ప్రతినిధి రాజాన సూర్య నాగేశ్వరరావు, టీడీపీ పట్టణ అధ్యక్షుడు గొర్లె నానాజీ, కరణం రవి, భీముని సత్యనారాయణ, గుర్రాల రాము, జనసేన పట్టణ అధ్యక్షుడు బొద్దపు శ్రీను, ప్రభుత్వ పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు సీహెచ్.సోమేశ్వరరావు తదితరులతో పాటు పట్టణవాసులు పాల్గొన్నారు.



బాలు వర్ధంతిలో మాట్లాడుతున్న చలపతిరావు, (ఇన్ సెట్) పాటలు పాడుతున్న గాయనీ గాయకుడు

జిల్లా స్థాయి హాకీ టోర్నీ ప్రారంభం

ఎలమంచిలి, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని రాజీవ్ గాంధీ క్రీడా మైదానంలో ఆదివారం జిల్లా స్థాయి హాకీ టోర్నమెంట్ ప్రారంభమైంది. తొలుత జనసేన పట్టణ అధ్యక్షుడు బొద్దపు శ్రీను పోటీలను ప్రారంభించి మాట్లాడారు. క్రీడల్లో రాణించే వారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. జిల్లాహాకీ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో మూడు రోజుల పాటు ఈ పోటీలు రౌండ్ రాబిన్ లీగ్ పద్ధతిలో జరగనున్నాయని కన్వీనర్ కె.నరేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జీవీ రెడ్డి, రాంబాబు, టి.నాని, టి.చిన్ని తదితరులతో పాటు క్రీడాకారులు పాల్గొన్నారు.



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న బొద్దపు శ్రీను

వైసీపీ శ్రేణులకు ఎల్లవేళలా అండగా ఉంటా: ధర్మశ్రీ

ఎలమంచిలి, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి) : ఇక్కడి వైసీపీ క్యాంపు కార్యాలయంలో ఆదివారం డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్‌ను ఆ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ కర ణం ధర్మశ్రీ, ఎంపీపీ బోదెపు గోవింద్ ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ధర్మశ్రీ మాట్లాడుతూ నాయకులు, కార్య కర్తలకు ఎల్ల ప్పుడూ అండగా ఉంటామన్నారు. ఎవరికి ఎటు వంటి అన్యాయం జరిగినా డిజిటల్ బుక్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. మునిసిపల్ వైస్ ఛైర్మన్‌లు బెజవాడ నాగేశ్వరరావు, అర్రెపు గుప్తా, పార్టీ పట్టణ అధ్యక్షుడు బొద్దపు యర్రయ్యదొర, మండల శాఖ అధ్యక్షుడు కొల్లి త్రినాథ్, నాయకులు, కౌన్సిలర్లు దాసరి కుమార్, దూది నరసింహమూర్తి, గొర్లె వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



డిజిటల్ బుక్‌ను ప్రారంభిస్తున్న ధర్మశ్రీ, తదితరులు

వైసీపీ బలోపేతానికి పాటుపడాలి: అమర్

ఎస్.రాయవరం, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): వైసీపీ బలోపేతానికి కృషి చేయాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ పార్టీ శ్రేణులకు సూచించారు. మండలంలోని అడ్డరోడ్డు తిమ్మాపురంలో ఆదివారం పాయకరావుపేట నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి కంబాల జోగులు అధ్యక్షతన కార్యకర్తలతో సమావేశం నిర్వహించా రు. ఎలమంచిలి నియోజకవర్గ సమన్వయకర్త, పీఏసీ సభ్యుడు కరణం ధర్మశ్రీ, అనకాపల్లి పార్లమెంట్ పార్టీ సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్, జిల్లా పరిశీలకురాలు శోభ హైమావతి, నియోజకవర్గ పరిశీలకులు పైలా శ్రీనివాసరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అమరనాథ్ మాట్లాడుతూ వైసీపీ నాయకులు, కార్యకర్తలు ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. పార్టీ అధినేత జగన్ తీసుకువచ్చిన డిజిటల్ బుక్‌లో ఏవైనా సమస్యలుంటే అందులో నమోదు చేయాలని కార్యకర్తలకు సూచించారు.

అనంతరం వైసీపీ డిజిటల్ క్యూఆర్ కోడ్ కరపత్రాన్ని విడుదల చేశారు.. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ డీవీ సూర్యానారాయణరాజు, జిల్లా మత్స్యకార సొసైటీ ఛైర్మన్ మాతా గుర్నాథరావు, నాయకులు వీసం రామకృష్ణ, చిక్కాల రామారావు, వైసీపీ మండల అధ్యక్షుడు మధువర్మ, మండలంలోని వైసీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



వైసీపీ డిజిటల్ క్యూఆర్ కోడ్ కరపత్రాన్ని విడుదల చేస్తున్న అమరనాథ్

నునపర్తి చాకిరేవు వద్ద వివాదం

▸▸ పోలీసుల జోక్యంతో వెనక్కతగ్గిన ఇరువర్గాలవారు



చాకిరేవు వద్ద ఇరువర్గాల వారు వివాదం

అచ్యుతాపురం, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని నునపర్తి గ్రామంలో గల చాకిరేవు వద్ద ఆదివారం వివాదం తలెత్తింది. పోలీసుల జోక్యంతో తాత్కాలికంగా సద్దుమణిగింది. ఇందుకు సంబంధించిన వివరాలివి. నునపర్తి సర్వే నంబరు 1/5సిలో సుమారు 2.25 ఎకరాల గెడ్డ పోరంబోకు స్థలంలో అదే గ్రామానికి చెందిన సుమారు 40 కుటుంబాలకు చెందిన రజకులు వంశపారంపర్యంగా చాకిరేవుగా వినియోగిస్తున్నారు. అయితే ఈ స్థలానికి తమకు గతంలో ప్రభుత్వం పట్టా ఇచ్చిందని, అది తమకే చెందుతుందని పలువురు భూమి స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నించారు. దీంతో నలమారెమ్మ రజక సంఘం తరఫున సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేశారు. దీనిపై ఆర్‌డీవో విచారణ జరిపి, ఈ భూమికి సెప్టెంబరు 1977లో చుక్క సన్యాసమ్మ పేరున డి.పట్టా ఇచ్చారని, అయితే పట్టాదారు ఇప్పటి వరకు ఎటువంటి సాగు చేయనందున పీఓటీ చట్టం ప్రకారం ఈ పట్టాను రద్దుచేయాలంటూ గత ఏడాది సెప్టెంబరులో అచ్యుతాపురం తహశీల్దార్‌ను ఆదేశించారు. కానీ ఇప్పటి వరకు సదరు పట్టాను రద్దు చేయలేదు. రజకులు మాత్రం తమ వృత్తిని కొనసాగిస్తున్నారు. ఆదివారం పట్టా పొందిన బంధువులు మొక్కలు నాటేందుకు రాగా రజకులు అడ్డుకున్నారు. పోలీసులు వెళ్లి వివాదాన్ని ఆపారు.

నేడు దుప్పితూరు పీఏసీఎస్ మహాజన సభ

అచ్యుతాపురం, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): మండలంలోని దుప్పితూరు వ్యవసాయ సహకార పరపతి సంఘంలో సోమవారం మహాజన సభ నిర్వహిస్తున్నట్టు పాలకవర్గ సభ్యులు తెలిపారు. ఈపీఏసీఎస్‌కు దేశంశెట్టి వెంకట రమణను ఇటీవలే ఛైర్మన్‌గా ప్రభుత్వం నియమించింది. ఈ సందర్భంగా జరగనున్న మహాజన సభను సభ్యులంతా విజయవంతం చేయాల్సిందిగా కోరారు.

జీఎస్టీలో మార్పుతో అందరికీ మేలు

రాంబిల్లి పీఏసీఎస్ ఛైర్‌పర్సన్ చిట్టిబాబు

రాంబిల్లి, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేస్తున్నాయని రాంబిల్లి పీఏసీఎస్ ఛైర్‌పర్సన్ ఎరిపల్లి చిట్టిబాబు అన్నారు. మండలంలోని జడ్.చింతువా పంచాయతీ లోవపాలెంలో సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్ పేరిట ఆదివారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో మాట్లాడారు. జీఎస్టీలో చేపట్టిన మార్పులతో అన్ని వర్గాల ప్రజలకు లబ్ధి చేకూరుతుందన్నారు. అనంతరం కూటమి ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను వివరించారు. టీడీపీ నాయకులు చెల్లూరి ఆనంద్, చెల్లూరు రమణ, చోడిపల్లి చిట్టిబాబు, బన్ని, ఎరిపల్లి పవన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం రేపు

ఎస్.రాయవరం, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): మండలంలో పెదగుమ్ములూరు, ఎస్.రాయవరం సబ్ స్టేషన్ పరిధిలో ఆర్‌డీఎస్‌ఎస్ పనుల్లో భాగంగా మంగళవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్టు ఏపీఈపీడీసీఎల్ అనకాపల్లి ఈఈ కె.రాజశేఖర్ తెలిపారు. పెట్టుగోళ్ళపల్లి, నీలాద్రిపురం, రామయ్యపట్నం, ఎస్.రాయవరం పట్టణం, సర్వసిద్ధి, ఉప్పరాపల్లి, వెంకటాపురం, లింగరాజుపాలెం, జేవీ పాలెం, సర్వసిద్ధి, కర్రివానిపాలెం, బసవపాడు, సైతారుపేట, వాకపాడు గ్రామాలతో పాటు వాతాడ ఆక్వా సర్వీసులు. నక్కపల్లి మండలం పెద దొడ్డుగొల్లు, రామకృష్ణపురం, పెద బోదిగళ్లం, సీతమ్మపాలెం గ్రామాల వినియోగదారులు సహకరించాలని కోరారు.

వైసీపీ మండల అధ్యక్షుడిగా మధువర్మ



ఎస్. రాయవరం, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): వైసీపీ మండల అధ్యక్షుడిగా గుర్రాజుపేటకు చెందిన సీనియర్ నాయకుడు ఎస్. మధువర్మ ఆ పార్టీ అధిష్టానం నియమించింది. ఉపాధ్యక్షుడిగా వెదుళ్ల బంగారితోపాటు పలువురు ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులను నియమిస్తూప్రకటన జారీ చేసింది. నూతన అధ్యక్షుడు మధువర్మతో పాటు కార్యవర్గానికి పలువురు వైసీపీ నేతలు శుభాకాంక్షలు తెలిపారు.

గౌరీపట్నం రూట్లో ట్రాఫిక్ కష్టాలు

... 5వ పేజీ తరువాయి

ఇటు నుంచి వెళ్లే వాహనాలు కూడా గౌరీపట్నం మీదుగానే నడుస్తుండడంతో ఈ మార్గంలో రద్దీ పెరిగిపోయింది. ఇది అసలే ఇరుకుగా వున్న సింగిల్ లేన్ కావడం, రెండువైపులా అ పంటపొలాలు ఉండడంతో వాహనాలు ఎదురైతే సులభంగా తప్పుకునే అవకాశం లేదు. దీంతో ఎక్కడపడితే అక్కడ ట్రాఫిక్ స్తంభిస్తున్నది. దీంతో చోడవరం నుంచి వడ్డాది చేరుకోవడానికి ఎంత సమయం పడుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. పోలీసులు సైతం పట్టించుకునే పరిస్థితి లేకపోయింది. కాగా విజయరామరాజుపేట కాజ్‌వే పనులు పునరుద్ధరణ పనులు మొదలయ్యాయి. ఇది పూర్తికావడానికి వారం రోజులు పట్టే అవకాశం వుంది. అప్పటి వరకు గౌరీపట్నం మార్గంలో వాహనాదాలకు ఇక్కట్లు తప్పవు.

వడ్డాది వంతెన పై ట్రాఫిక్ జామ్



భారీగా నిలిచిపోయిన వాహనాలు

బుచ్చెయ్యపేట సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వడ్డాది వంతెనపై ఆదివారం పలుమార్లు ట్రాఫిక్ స్తంభించింది. వారపు సంతను ప్రధాన రహదారిపై నిర్వహించడం, రెండో తేదీన దసరా పండుగ సందర్భంగా వ్యాపారులు, కొనుగోలుదారులు అధిక సంఖ్యలో రావడంతో ఈ సమస్య ఏర్పడింది. వంతెన మీద నుంచి మాడుగుల రోడ్డు వరకు వాహనాలు నిలిచిపోవడంతో ప్రయాణికులు ఇబ్బంది పడ్డారు.

రోడ్డు ప్రమాదంలో నేవీ ఉద్యోగి మృతి

... 5వ పేజీ తరువాయి

సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలిలా వున్నాయి. కర్నూలు నగరంలోని కృష్ణానగర్ ప్రాంతానికి చెందిన పి.రఘురామిరెడ్డి నేవీలో ఉద్యోగం చేస్తున్నారు. కొంతకాలం నుంచి హైదరాబాద్ నగర శివారులోని అల్మాస్‌గుడ వినాయక హిల్స్‌లో నివాసం వుంటున్నారు. వ్యక్తిగత పనిమీద విశాఖపట్నం వచ్చిన ఆయన ఆదివారం మధ్యాహ్నం ద్విచక్ర వాహనంపై జాతీయ రహదారి మీదుగా రాజమహేంద్రవరం వైపు వెళుతున్నారు. ఎలమంచిలి మండలం పులపర్తి జంక్షన్ వద్ద రోడ్డు దాటుతున్న పులి మల్లికార్జున్ అనే స్థానికుడిని బలంగా ఢీకొన్నారు. దీంతో ద్విచక్రవాహనం అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొన్నది. రఘురామిరెడ్డికి నుదుటిపై బలమైన గాయం కావడంతో అక్కడికక్కడే మృతిచెందారు. మల్లికార్జున్‌కు తీవ్రగాయాలయ్యాయి. ఇతనిని ఎలమంచిలి సీహెచ్‌సీకి తరలించి, ప్రథమ చికిత్స అనంతరం అనకాపల్లి ఎన్టీఆర్ ఆస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న ఎలమంచిలి రూరల్ పోలీసులు సంఘటన స్థలానికి వచ్చి, మృతునివద్ద లభించిన ఆధారాలతో కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి చెప్పారు.

రహదారుణం!

... 5వ పేజీ తరువాయి



ఎం.కోడూరు వద్ద ఆనవాళ్లు లేని తారు రోడ్డు

ఎంత లోతు వుందో అంచనా వేయలేక ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఆటోలు, కార్లు, వ్యాన్ల విడిభాగాలు దెబ్బతింటున్నాయి. మొత్తం మీద ప్రయాణికుల ఒళ్లు హూనం అవుతున్నది. రాత్రిపూట దగ్గరకు వచ్చే వరకు గోతులు కనిపించకపోవడంతో ప్రమాదాలబారిన పడుతున్నారు. ఈ రహదారి మీదుగా రాకపోకలు సాగించే వారిలో ఎక్కువ మంది మాడుగుల మండలంతోపాటు అల్లూరి జిల్లా పాడేరు ప్రాంతానికి చెందిన వారు వుంటారు. ఈ రోడ్డు అభివృద్ధికి అధికారులు గతంలో టెండర్లు పిలిచి, కాంట్రాక్టర్‌కు అగ్రిమెంట్ చేశారు. కొంతమేర పనులు చేసిన తరువాత బిల్లులు మంజూరు కాకపోవడంతో కాంట్రాక్టర్ పనులు ఆపేసినట్టు తెలిసింది. కొత్తగా రోడ్డు వేయడం అటుంచి... కనీసం గోతులనైనా అధికారులు పూడ్చించాలని వాహనదారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

8 నుంచి జాతీయ స్థాయి స్త్రీ, పురుషుల టెన్నికాయిట్ పోటీలు

- ఉత్తరప్రదేశ్‌లోని నోయిడా యూనివర్సిటీలో నిర్వహణ
- రాష్ట్రం తరఫున తలపడనున్న జట్లకు ప్రత్యేక శిక్షణ
- జాతీయ టెన్నికాయిట్ అసోసియేషన్ టెక్నికల్ కమిటీ చైర్మన్ సత్యనారాయణ


సత్యనారాయణ

అనకాపల్లి టౌన్, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి) : ఉత్తర ప్రదేశ్‌లోని నోయిడా యూనివర్సిటీలో వచ్చే నెల ఎనిమిదో తేదీ నుంచి 12వ తేదీ వరకు 49వ జాతీయ సీనియర్ స్త్రీ, పురుషుల టెన్నికాయిట్ పోటీలు నిర్వహించనున్నట్టు జాతీయ టెన్నికాయిట్ అసోసియేషన్ టెక్నికల్ కమిటీ చైర్మన్ కేఎస్‌వీ సత్యనారాయణ తెలిపారు. ఆదివారం ఇక్కడ విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఈ పోటీల్లో దేశంలోని అన్ని రాష్ట్రాల నుంచి క్రీడాకారులు తలపడను న్నారన్నారు. జాతీయ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు ఆధార్ కార్డు, నాలుగు పాస్ పోర్టుసైజు ఫొటోలు, నివాస ధ్రువపత్రం విధిగా ఆన్‌లైన్ చేయాలన్నారు. ఈ ఆంధ్రప్రదేశ్ స్త్రీ, పురుషుల జట్లకు శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. స్త్రీలకు విజయనగరం జిల్లా చీపురుపల్లిలో కోచ్ శశి (రామారావు), పురుషులకు కాకినాడ జిల్లా మండపేటలో కె.రమేష్ శిక్షణ ఇస్తున్నట్టు ఆయన వివరించారు.

'ఏఎంఏఎల్'లో పూర్వ విద్యార్థుల కలయిక


సత్కారం పొందిన రిటైర్డు అధ్యాపకులతో పూర్వ విద్యార్థులు

కొత్తూరు, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి) : ఇక్కడి ఏఎంఏఎల్ కళాశాలలో 1996-99 విద్యా సంవత్సరంలో డిగ్రీ చదువుకున్న విద్యార్థులు ఆదివారం సిల్వర్ జూబ్లీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత సెమినార్ హాలులో అంతా కలుసుకుని ఒకరి యోగక్షేమాలు ఒకరు తెలుసుకున్నారు. నాటి మధుర స్మృతులను జ్ఞప్తికి తెచ్చుకున్నారు. నాడు విద్యాబోధన చేసి అధ్యాపకులను సత్కరించారు. ఈ సందర్భంగా రిటైర్డు అధ్యాపకులు అప్పల ఆదినారాయణ, మారేశ్వరరావు, అశోక్‌కుమార్, నాగేశ్వరరావు, విజయకుమారి, పైడిరాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విద్యకు అధిక ప్రాధాన్యం ఇస్తూ తమ పిల్లలను విద్యావంతులుగా తీర్చిదిద్దుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు గొంప వెంకట్, బోయిన చిన్నారావు, నరసింహమూర్తి, సింహాద్రి, గోపి, పూర్ణచంద్రరావు తదితర పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

జీఎస్టీ 2.0 సంస్కరణలతో అన్ని వర్గాలకు మేలు


సబ్బవరంలో జీఎస్టీ సంస్కరణలను వివరిస్తున్న నర్సింగరావు

సబ్బవరం, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి) : కేంద్ర ప్రభుత్వం తెచ్చిన జీఎస్టీ 2.0 సంస్కరణలతో దేశంలో అన్ని వర్గాల ప్రజలకు, వ్యాపారస్థులకు మేలు చేకూరుతుందని బీజేపీ మండల అధ్యక్షుడు గొంప నర్సింగరావు అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో పార్టీ శ్రేణులతో కలిసి పర్యటించి జీఎస్టీ సంస్కరణలపై ప్రజలకు అవగాహన కల్పించారు. సామాన్య, మధ్య తరగతి ప్రజలను దృష్టిలో పెట్టుకుని కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం ఈ చర్యలు చేపట్టినట్టు చెప్పారు. స్వదేశీ వస్తువులనే ప్రతి ఒక్కరూ కొనుగోలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు స్వామి చక్రవర్తి, రెడ్డి చినరామునాయుడు, ఆకాష్ కుమార్ సింగ్, సామ్రాట్, సాలాపు శ్రీను, గోకాడ శివ తదితరులు పాల్గొన్నారు.

'భగత్‌సింగ్ ఆశయాలను కొనసాగించాలి'

తుమ్మపాల, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి) : స్వాతంత్ర్య సమరయోధుడు సర్దార్ భగత్‌సింగ్ ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజాన దొరబాబు పిలుపునిచ్చారు. భగత్‌సింగ్ జయంతి సందర్భంగా ఆదివారం యూనియన్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దొరబాబు మాట్లాడుతూ దేశం కోసం ప్రాణత్యాగం చేసిన గొప్ప యోధుడుగా పేర్కొన్నారు. భగత్‌సింగ్ కార్మిక పక్షపాతి అన్నారు. ఈ కార్యక్రమంలో అల్యూమినియం వర్కర్స్ యూనియన్ ప్రతినిధులు బుద్ధ భద్రరావు, కొండూరు వీరాచారి, కె.శ్రీను, గిరి, శ్యామ్, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో జగన్మాతకు పూజలు

- వాడవాడలా అత్యంత వైభవోపేతంగా శరన్నవరాత్రి ఉత్సవాలు
- వివిధ రూపాల్లో ఆదిమాత దర్శనం


భద్రకాళి అలంకరణలో కన్యకాపరమేశ్వరి


నూకాంబిక ఆలయంలో ఉత్సవమూర్తికి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ పంచామృతాభిషేకాలు


లలితా త్రిపురసుందరీదేవి అలంకరణలో సతకంపట్టు కనకదుర్గమ్మ


నూకాంబికను దర్శించుకుంటున్న జేసీ జాహ్నవి దంపతులు

అనకాపల్లి టౌన్/తుమ్మపాల, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి) : శరన్నవరాత్రి ఉత్సవాలు అంతటా అత్యంత వైభవోపేతంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా పట్టణంలోని నూకాంబిక ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. బాలాలయంలోని ఉత్సవమూర్తికి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ పంచామృతాలతో అభిషేకించారు. 108 కలశాలతో పూజలు జరిపారు. జిల్లా జాయింట్ కలెక్టర్ జాహ్నవి, పృథ్వీతేజ దంపతులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ సహాయ కమిషనర్ కె.ఎల్. సుధారాణి, మాజీ చైర్మన్ పీలా నాగశ్రీను జేసీ దంపతులను సత్కరించారు. డీసీఎంఎస్ చైర్మన్ కోట్ని బాలాజీ కుటుంబ సభ్యులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఇదిలావుంటే, కన్యకాపరమేశ్వరీ ఆలయంలో భద్రకాళిదేవిగా, సతకంపట్టులోని కనకదుర్గమ్మ లలితాత్రిపురసుందరీదేవిగా, కామాక్షిదేవి ఆలయంలో వ్యాఘ్రవాహినీదేవిగా, భోగలింగేశ్వరస్వామి ఆలయంలో సర్వకామదాంబ అమ్మవారు కాళికాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. విజయరామరాజుపేట అండర్ బ్రిడ్జి వద్ద గల నవదుర్గ శక్తిపీఠం కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కనకదుర్గను అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ, టీడీపీ మీడియా ప్రతినిధి ఎస్.భానుచందర్ తదితరులు దర్శించుకున్నారు. నరసింగరావుపేట దుర్గాసాయి గణపతి దేవాలయంలో శ్రీశక్తి పీఠం 25వ వార్షికోత్సవం సందర్భంగా దుర్గామాతకు విశేష పూజలు జరిపారు. కోట్నివీధిలో ఏర్పాటు చేసిన కనకదుర్గమ్మను వైసీపీ అనకాపల్లి సమన్వయకర్త మలసాల భరత్‌కుమార్, పార్టీ నాయకులు దర్శించుకున్నారు. ఇదిలావుంటే, నూకాంబిక ఆలయానికి ఆదివారం భక్తులు పోటెత్తారు. వివిధ జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో తరలి వచ్చి అమ్మవారి దర్శించుకున్నారు.

అలాగే, తుమ్మపాలలో శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు.

లంకెలపాలెం : జీవీఎంసీ 79వ వార్డు లంకెలపాలెం దుర్గమాంబ ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు ఆదివారం చండీదేవిగా దర్శనమిచ్చారు. ఆలయ కమిటీ చైర్మన్ సుందరపు అప్పారావుతో పాటు కమిటీ సభ్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. పెదముషిడివాడ, గండివానిపాలెం గ్రామాల్లో దేవీనవరాత్రి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి.

మహోన్నతుడు గుర్రం జాషువా

- జయంత్యుత్సవంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు పరమేశ్వరరావు


మాట్లాడుతున్న పరమేశ్వరరావు

కొత్తూరు, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి) : ఆధునిక తెలుగు కవుల్లో ప్రముఖ స్థానం పొందిన కవి గుర్రం జాషువా అని బీజేపీ జిల్లా అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు అన్నారు. అనకాపల్లి పట్టణంలో ఆదివారం జరిగిన గుర్రం జాషువా జయంత్యుత్సవంలో ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు కేఎస్‌పీ చక్రవర్తి, బీవీకే కళాశాల అధ్యాపకుడు ఎం.మోహన్‌రావుతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక ప్రయోజనాలను గుర్తించి రచనలు చేసిన మహోన్నత వ్యక్తి జాషువాగా పేర్కొన్నారు. కవిత్వాన్ని ఆయుధంగా చేసుకొని మూఢాచారాలపై తిరగబడ్డారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు పొన్నగంటి అప్పారావు, రవిరాజు, ఎలుసూరి గాటీలు, సామ్రాట్ కుమార్, బొడ్డేడ నాగేశ్వరరావు, రామునాయుడు, రత్నభరత్ తదితరులు పాల్గొన్నారు.

కశింకోటలో..

కశింకోట : గుర్రం జాషువా జయంతిని ఇక్కడి గుర్రం జాషువా కాలనీలో నిర్వహించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జాషువా జీవిత చరిత్రలో ముఖ్య ఘట్టాలను వివరించారు. కూటమి నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

లారీ ఢీకొని తండ్రీకొడుకులకు గాయాలు

- ఇ-బోనంగి నుంచి అనకాపల్లికి బైక్ వెళుతుండగా ప్రమాదం


చికిత్స పొందుతున్న సంజీవఅప్పారావు

లంకెలపాలెం, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): లారీ ఢీకొన్న ప్రమాదంలో తండ్రీకొడులు గాయపడ్డారు. జాతీయ రహదారి లంకెలపాలెం కూడలికి సమీపంలో గల మరిడిమాంబ ఆలయం వద్ద ఆదివారం ఉదయం ఈ ప్రమాదం చోటుచేసుకొంది. ఇందుకు సంబంధించి పరవాడ పోలీసులు తెలిపిన వివరాలివి. ఫార్మాసిటీ పునరావాస కాలనీ ఇ-బోనంగికి చెందిన తండ్రీ కొడుకు మంత్రి సంజీవ అప్పారావు, గణేశ్‌లు ద్విచక్ర వాహనంపై అనకాపల్లి వెళుతున్నారు. సరిగ్గా మరిడిమాంబ ఆలయం వద్దకు వచ్చేసరికి అదే మార్గంలో వెనుక వస్తున్న లారీ ఢీకొంది. ఈ ప్రమాదంలో ఇరువురికీ గాయాలయ్యాయి. వెంటనే అగనంపూడి ప్రభుత్వ ప్రాంతీయ ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు పరవాడ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నైట్రిక్ యాసిడ్ పడి నలుగురికి గాయాలు

- ఆస్పత్రిలో చికిత్సలు
- ఇండస్ట్రియల్ ఏరియాలోని పరిశ్రమలో ఘటన


ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కార్మికులు

లంకెలపాలెం, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ 79వ వార్డు పరిధి లంకెలపాలెం ఇండస్ట్రియల్ ఏరియాలో గల శ్రీరామ పరిశ్రమలో ప్రమాదం చోటు చేసుకొంది. నైట్రిక్ యాసిడ్ పడడంతో ఒడిశాకు చెందిన నలుగురికి గాయాలయ్యాయి. శనివారం రాత్రి చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధించి పరవాడ పోలీసులు తెలిపిన వివరాలివి. పరిశ్రమలోని బల్క్ ట్యాంకర్ నుంచి డబ్బాల్లో నైట్రిక్ యాసిడ్ నింపే పనిని కార్మికులు చేపడుతుండగా, ప్రమాదవశాత్తు ఒక డబ్బా పగిలిపోయింది. ఒక్కసారిగా యాసిడ్ అక్కడ పనిచేస్తున్న కార్మికులు జిట్టు, రంజూ, శివ, సుదర్శన్‌లపై పడింది. దీంతో వీరికి కాళ్లు, చేతులు, శరీరంపై కాలిన గాయాలయ్యాయి. తొలిత వడ్లపూడిలోని ఆస్పత్రిలో ప్రథమ చికిత్సలు అందించిన అనంతరం మెరుగైన వైద్యం నిమిత్తం విశాఖలోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. ప్రమాదంలో గాయపడిన వారంతా ఒడిశా రాష్ట్రం కొరాపుట్ జిల్లా నారాయణపట్నం మండలం పోడపోడూర్ గ్రామానికి చెందిన వారు. వీరికి ఎలాంటి ప్రాణాపాయం లేదని, ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని పోలీసులు వివరించారు. పరవాడ సీఐ మల్లికార్జునరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

షిర్డీసాయికి ప్రత్యేక పూజలు


బాబాను దర్శించుకుంటున్న భక్తులు

సబ్బవరం, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి) : ఆరిపాక సమీపం చెరుకు కాటా వద్ద గల షిర్డీసాయి ఆలయంలో ఆదివారం బాబా జయంత్యుత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విశేష పూజలు చేపట్టారు. ధర్మకర్త మళ్ల శ్వరరావు, భక్తులు దర్శించుకున్నారు.

విద్య, వైద్యానికి వర్తక సంఘం తొలి ప్రాధాన్యం

- ఉపకార వేతనాల పంపిణీలో ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ


ఉపకార వేతనాలు పొందిన విద్యార్థులతో ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ తదితరులు

అనకాపల్లి టౌన్, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి) : స్వాతంత్ర్యం రాకముందే ప్రజలకు విద్య, వైద్యం ముఖ్యమని భావించి అప్పటి పెద్దలు వర్తక సంఘం ద్వారా డిగ్రీ కళాశాల, ప్రసూతి ఆస్పత్రి నిర్మించారని ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ అన్నారు. ఇక్కడి కొణతాల సుబ్రహ్మణ్యం కల్యాణ మండపంలో ఆదివారం గౌరీ సంఘం ఆధ్వ ర్యంలో ఎమ్మెల్యే చేతుల మీదుగా విద్యార్థులకు రూ.8.63 లక్షల ఉపకార వేతనాల పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు చక్కగా చదువుకుని తల్లిదండ్రులకు, పుట్టిపెరిగిన ప్రాంతానికి మంచి పేరు తీసుకు రావాలన్నారు. అంతకు ముందు ఎమ్మెల్యే కొణతాల గౌరీమాతను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో వర్తక సంఘం కార్యదర్శి కొణతాల లక్ష్మీనారాయణ, ఆలయ కమిటీ అధ్యక్షులు కర్రి సన్యాసినాయుడు, కార్యదర్శి బొడ్డేడ రామ సత్యనారాయణ, కోశాధికారి శరగడం జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అన్న సమారాధనలు

సబ్బవరం, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన కనకదుర్గమ్మ మండపాల్లో ఆదివారం అన్నసమారాధనలు జరిపారు. అంతకాపల్లి, రావలమ్మపాలెం గ్రామాల్లో బీజేపీ నాయకుడు చొక్కాకుల వెంకటరావు, లక్ష్మీ దంపతులు, టెక్కలిపాలెం, గుల్లేపల్లిలో మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్, ఎంపీపీ బోకం సూర్యకుమారి, వైసీపీ నేత గండి రవికుమార్‌లు అమ్మవారిని దర్శించుకున్న అనంతరం అన్నసమారాధనలను ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో ఎస్.నారాయణమూర్తి, చొక్కాకుల గోవింద, కర్రి బాబు, బోకం రామునాయుడు, బండారు శ్రీను, యడ్ల నాయుడు, మిడతాడ మహాలక్ష్మీనాయుడు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

చికెన్ ధరలు

బ్యాగ్	రూ.లలో
రైతు ధర	115.00
లైవ్ ధర	135.00
విత్ స్కిన్	240.00
స్కిన్ లెస్	250.00

కోడి గుడ్లు (నెక్)

వంద గుడ్లు	రూ.లలో
విశాఖపట్నం	530
విజయనగరం	534
శ్రీకాకుళం	534

మధుర గళంతో ప్రజల గుండెల్లో గూడు

▸ ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం వర్ధంతి సందర్భంగా కీర్తించిన వక్తలు ▸ ఆకట్టుకున్న సంగీత విభావరి

ఎలమంచిలి, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి) : గాత్రమాధుర్యంతో ప్రజల మదిలో చెరగని ముద్ర వేసుకున్న గొప్ప గాయకుడు పద్మ విభూషణ్ ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం అని మాజీ ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు అన్నారు. పట్టణంలోని గురవప్ప కల్యాణ మండపంలో ఆదివారం బాలసుబ్రహ్మణ్యం వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి చలపతిరావు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ బాలసుబ్రహ్మణ్యం ఎందరో గాయకులను తయారు చేసి చిత్రపరిశ్రమకు అందించారని కొనియాడారు. అనంతరం ప్రారంభమైన సంగీత విభావరి అందరినీ ఆకట్టుకుంది. గాయనీ, గాయకులు చక్కని మాటలు పాటి అందరి ప్రశంసలు అందుకున్నారు. కిర్లంపల్లి మల్లేశ్వరరావు, మత్తుర్తి రామారావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు బొద్దపు శ్రీను, టీడీపీ జిల్లా ప్రతినిధి రాజాన సూర్య నాగేశ్వరరావు, టీడీపీ పట్టణ అధ్యక్షుడు గొర్లె నానాజీ, కరణం రవి, భీముని సత్యనారాయణ, గుర్రాల రాము, జనసేన పట్టణ అధ్యక్షుడు బొద్దపు శ్రీను, ప్రభుత్వ పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు సీహెచ్.సోమేశ్వరరావు తదితరులతో పాటు పట్టణవాసులు పాల్గొన్నారు.





బాలు వర్ధంతిలో మాట్లాడుతున్న చలపతిరావు, (ఇన్ సెట్) పాటలు పాడుతున్న గాయనీ గాయకుడు

ఘనంగా భగత్‌సింగ్ జయంతి

అచ్యుతాపురం, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి) : భగత్‌సింగ్ జయంతిని మండలంలోని మోసయ్యపేటలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన విగ్రహానికి పలువురు పూలమాల వేసి నివాళులర్పించారు. స్వాతంత్ర్యం కోసం భగత్‌సింగ్ చేసిన పోరాటాన్ని వారు వివరించారు. ప్రజా సంఘాల నాయకులు కె.సోమినాయుడు, యు.రామకృష్ణ, అప్పారావు, తాతారావు, శివ, ప్రకాశ్, ప్రసాద్‌రాజు తదితరులు పాల్గొన్నారు.



భగత్‌సింగ్ విగ్రహం వద్ద ప్రజా సంఘాల నివాళి

జిల్లా స్థాయి హాకీ టోర్నీ ప్రారంభం

ఎలమంచిలి, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని రాజీవ్ గాంధీ క్రీడా మైదానంలో ఆదివారం జిల్లా స్థాయి హాకీ టోర్నమెంట్ ప్రారంభమైంది. తొలుత జనసేన పట్టణ అధ్యక్షుడు బొద్దపు శ్రీను పోటీలను ప్రారంభించి మాట్లాడారు. క్రీడల్లో రాణించే వారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. జిల్లాహాకీ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో మూడు రోజుల పాటు ఈ పోటీలు రౌండ్ రాబిన్ లీగ్ పద్ధతిలో జరగున్నాయని కన్వీనర్ కె.నరేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జీవీ రెడ్డి, రాంబాబు, టి.నాని, టి.చిన్ని తదితరులతో పాటు క్రీడాకారులు పాల్గొన్నారు.



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న బొద్దపు శ్రీను

వైసీపీ శ్రేణులకు ఎల్లవేళలా అండగా ఉంటా : ధర్మశ్రీ

ఎలమంచిలి, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి) : ఇక్కడి వైసీపీ క్యాంపు కార్యాలయంలో ఆదివారం డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్‌ను ఆ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ కరణం ధర్మశ్రీ, ఎంపీపీ బోదెపు గోవింద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ధర్మశ్రీ మాట్లాడుతూ నాయకులు, కార్య కర్తలకు ఎల్ల ప్పుడూ అండగా ఉంటామన్నారు. ఎవరికి ఎటు వంటి అన్యాయం జరిగినా డిజిటల్ బుక్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. మునిసిపల్ వైస్ చైర్మన్‌లు బెజవాడ నాగేశ్వరరావు, అర్రెపు గుప్తా, పార్టీ పట్టణ అధ్యక్షుడు బొద్దపు యర్రయ్యదొర, మండల శాఖ అధ్యక్షుడు కొల్లి త్రినాథ్, నాయకులు, కౌన్సిలర్లు దాసరి కుమార్, దూది నరసింహమూర్తి, గొర్లె వెంకట్ పాల్గొన్నారు.



డిజిటల్ బుక్‌ను ప్రారంభిస్తున్న ధర్మశ్రీ, తదితరులు

గౌరీపట్నం రూట్లో ట్రాఫిక్ కష్టాలు

... 5వ పేజీ తరువాయి

ఇటు నుంచి వెళ్లే వాహనాలు కూడా గౌరీపట్నం మీదుగానే నడుస్తుండడంతో ఈ మార్గంలో రద్దీ పెరిగిపోయింది. ఇది అసలే ఇరుకుగా వున్న సింగిల్ లేన్ కావడం, రెండువైపులా అ పంటపొలాలు ఉండడంతో వాహనాలు ఎదురైతే సులభంగా తప్పుకునే అవకాశం లేదు. దీంతో ఎక్కడపడితే అక్కడ ట్రాఫిక్ స్తంభిస్తున్నది. దీంతో చోడవరం నుంచి వడ్డాది చేరుకోవడానికి ఎంత సమయం పడుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. పోలీసులు సైతం పట్టించుకునే పరిస్థితి లేకపోయింది. కాగా విజయరామరాజుపేట కాజ్‌వే పనులు పునరుద్ధరణ పనులు మొదలయ్యాయి. ఇది పూర్తికావడానికి వారం రోజులు పట్టే అవకాశం వుంది. అప్పటి వరకు గౌరీపట్నం మార్గంలో వాహనాదాలకు ఇక్కట్లు తప్పవు.

రహదారుణం!



ఎం.కోడూరు వద్ద ఆనవాళ్లు లేని తారు రోడ్డు

... 5వ పేజీ తరువాయి

ఎంత లోతు వుందో అంచనా వేయలేక ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఆటోలు, కార్లు, వ్యాన్ల విడిభాగాలు దెబ్బతింటున్నాయి. మొత్తం మీద ప్రయాణికుల ఒళ్లు హూనం అవుతున్నది. రాత్రిపూట దగ్గరకు వచ్చే వరకు గోతులు కనిపించకపోవడంతో ప్రమాదాలబారిన పడుతున్నారు. ఈ రహదారి మీదుగా రాకపోకలు సాగించే వారిలో ఎక్కువ మంది మాడుగుల మండలంతోపాటు అల్లూరి జిల్లా పాడేరు ప్రాంతానికి చెందిన వారు వుంటారు. ఈ రోడ్డు అభివృద్ధికి అధికారులు గతంలో టెండర్లు పిలిచి, కాంట్రాక్టర్‌కు అగ్రిమెంట్ చేశారు. కొంతమేర పనులు చేసిన తరువాత బిల్లులు మంజూరు కాకపోవడంతో కాంట్రాక్టర్ పనులు ఆపేసినట్టు తెలిసింది. కొత్తగా రోడ్డు వేయడం అటుంచి... కనీసం గోతులనైనా అధికారులు పూడ్చించాలని వాహనదారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో నేవీ ఉద్యోగి మృతి

... 5వ పేజీ తరువాయి

సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలిలా వున్నాయి. కర్నూలు నగరంలోని కృష్ణానగర్ ప్రాంతానికి చెందిన పి.రఘురామిరెడ్డి నేవీలో ఉద్యోగం చేస్తున్నారు. కొంతకాలం నుంచి హైదరాబాద్ నగర శివారులోని అల్మాస్‌గుడ వినాయక హిల్స్‌లో నివాసం వుంటున్నారు. వ్యక్తిగత పనిమీద విశాఖపట్నం వచ్చిన ఆయన ఆదివారం మధ్యాహ్నం ద్విచక్ర వాహనంపై జాతీయ రహదారి మీదుగా రాజమహేంద్రవరం వైపు వెళుతున్నారు. ఎలమంచిలి మండలం పులపర్తి జంక్షన్ వద్ద రోడ్డు దాటుతున్న పులి మల్లికార్జున్ అనే స్థానికుడిని బలంగా ఢీకొన్నారు. దీంతో ద్విచక్రవాహనం అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొన్నది. రఘురామిరెడ్డికి నుదుటిపై బలమైన గాయం కావడంతో అక్కడికక్కడే మృతిచెందారు. మల్లికార్జున్‌కు తీవ్రగాయాలయ్యాయి. ఇతనిని ఎలమంచిలి సీహెచ్‌సీకి తరలించి, ప్రథమ చికిత్స అనంతరం అనకాపల్లి ఎన్టీఆర్ ఆస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న ఎలమంచిలి రూరల్ పోలీసులు సంఘటన స్థలానికి వచ్చి, మృతునివద్ద లభించిన ఆధారాలతో కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి చెప్పారు.

భక్తిశ్రద్ధలతో శరన్నవరాత్రి ఉత్సవాలు


ఎలమంచిలిలో శాకంబరీ దేవిగా దర్శనమిస్తున్న కన్యకాపరమేశ్వరీ మాత


ఆలయం ఆవరణలో వాసవీ మహిళల పూజలు


అచ్యుతాపురం మండలం ఎంజేపురంలో పుష్పాలంకరణలో దుర్గాదేవి

ఎలమంచిలి, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి) : శరన్నవ రాత్రి ఉత్సవాలు వాడవాడలా అత్యంత వైభవోపేతంగా జరగుతున్నాయి. ఇందులో భాగంగా అమ్మవారు వివిధ రూపాల్లో దర్శనమిస్తున్నారు. ఎలమంచిలి పట్టణంలోని కన్యకాపరమేశ్వరీ అమ్మవారిని శాకంబరీదేవిగా అలంకరించారు. ఈ సందర్భంగా వేకుజాము నుంచి విశేష పూజలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. వాసవీ మహిళలంతా ఆలయ ప్రాంగణంలో లలితా సహస్ర నామ పారాయణం చేశారు.

అచ్యుతాపురం : దేవీనవరాత్రి ఉత్సవాలు మండలంలో ఘనంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా ఎంజేపురంలో అమ్మవారిని ఆదివారం వివిధ రకాల పుష్పాలతో అలంకరించారు. అనంతరం విశేష పూజలు నిర్వహించారు. పెద్దసంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు.

మునగపాక : మండలంలో వాడ్రాపల్లి గ్రామంలో దేవీనవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం భవానీ భక్తులు పేట తుళ్లి ఆడారు. తొలుత అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. అలాగే, మునగపాకలో నవయువత దేవి యూనియర్ యువకులు ఏర్పాటు చేసిన మండపంలో ఆదిమాతకు విశేష పూజలు నిర్వహిస్తున్నారు. ఆదివారం జరిగిన అన్నసమారాధనను జెడ్పీటీసీ సభ్యుడు పెంటకోట స్వామిసత్యనారాయణ, టీడీపీ, జనసేన పార్టీల మండల అధ్యక్షులు పెంటకోట విజయ్, టెక్కలి పరశురాం, ఆడారి కృష్ణ తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

రాంబిల్లి : నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని అప్పన్నపాలెం, రాజారాయుడుపాలెం గ్రామాల్లో అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం అన్నసమారాధనలు జరిపిన అనంతరం సాయంత్ర సారెను పురవీధుల గుండా ఊరేగించి ఆదిమాతకు నైవేద్యంగా సమర్పించారు. ఈ వేడుకల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

'జీఎస్‌టీలో మార్పుతో అందరికీ మేలు'

రాంబిల్లి, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి) : ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేస్తున్నాయని రాంబిల్లి పీఏసీఎస్ చైర్‌పర్సన్ ఎరిపల్లి చిట్టిబాబు అన్నారు. మండలంలోని జడ్.చింతువా పంచాయతీ లోవపాలెంలో సూపర్ జీఎస్‌టీ- సూపర్ సేవింగ్ పేరిట ఆదివారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో మాట్లాడారు. జీఎస్‌టీలో చేపట్టిన మార్పులతో అన్నివర్గాల ప్రజలకు లబ్ధి చేకూరుతుందన్నారు. అనంతరం కూటమి ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను వివరించారు. టీడీపీ నాయకులు చెల్లూరి ఆనంద్, చెల్లూరు రమణ, చోడిపల్లి చిట్టిబాబు, బన్ని, ఎరిపల్లి పవన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

'సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించండి'

మునగపాక, సెప్టెంబర్ 28 (ఆంధ్రజ్యోతి) : వైసీపీ పాలనలో అన్ని రంగాల్లో వెనుకబడిన రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కూటమి పాలన సాగుతోందని టీడీపీ మండల అధ్యక్షుడు పెంటకోట విజయ్ అన్నారు. ఇక్కడి పార్టీ కార్యాలయంలో ఆదివారం ఐదు గ్రామాల కార్యకర్తలతో ఏర్పాటైన సమావేశంలో నిర్వహించారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ మాట్లాడుతూ స్కిల్ డెవలప్‌మెంట్‌కు సంబంధించి వర్క్ ఫమ్ హోమ్‌గా ఉపాధి కల్పించేందుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్టు చెప్పారు. అర్హులు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు.ఈ సమావేశంలో జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు, నాగవరం, మల్లవరం, కుంచవానిపాలెం, అప్పికొండవానిపాలెం, గొల్లలపాలెం తదితర గ్రామాలకు చెందిన పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

నేడు దుప్పితూరు పీఏసీఎస్‌లో మహాజన సభ

అచ్యుతాపురం, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి) : దుప్పితూరు వ్యవసాయ సహకార పరపతి సంఘంలో సోమవారం మహాజన సభ నిర్వహిస్తున్నట్టు పాలకవర్గ సభ్యులు తెలిపారు. ఈపీఏసీఎస్‌కు దేశంశెట్టి వెంకట రమణను ఇటీవలే చైర్మన్‌గా ప్రభుత్వం నియమించింది. ఈ సందర్భంగా జరగనున్న మహాజన సభను విజయవంతం చేయాల్సిందిగా కోరారు.

రాంబిల్లిలో పూర్వ విద్యార్థులు సమ్మేళనం

రాంబిల్లి, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రం రాంబిల్లి హైస్కూల్‌లో 1999- 2000 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఒకరినొకరు ఆప్యాయంగా పలుకరించుకున్నారు. నాడు తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఎం.శ్రీనివాస్, ఎస్.గోవింద్, బి.కనకదుర్గ, అజయ్, ఎ.సతీష్ కుమార్, సిహెచ్.నాగేష్, పంచదార్ల మూర్తి తదితరులు పాల్గొన్నారు.

నునపర్తి చాకిరేవు వద్ద వివాదం

▸▸ పోలీసుల జోక్యంతో వెనక్కతగ్గిన ఇరువర్గాలవారు


చాకిరేవు వద్ద ఇరువర్గాల వారు వివాదం

అచ్యుతాపురం, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని నునపర్తి గ్రామంలో గల చాకిరేవు వద్ద ఆదివారం వివాదం తలెత్తింది. పోలీసుల జోక్యంతో తాత్కాలికంగా సద్దుమణిగింది. ఇందుకు సంబంధించిన వివరాలివి. నునపర్తి సర్వే నంబరు 1/5సిలో సుమారు 2.25 ఎకరాల గెడ్డ పోరంబోకు స్థలంలో అదే గ్రామానికి చెందిన సుమారు 40 కుటుంబాలకు చెందిన రజకులు వంశపారంపర్యంగా చాకిరేవుగా వినియోగిస్తున్నారు. అయితే ఈ స్థలానికి తమకు గతంలో ప్రభుత్వం పట్టా ఇచ్చిందని, అది తమకే చెందుతుందని పలువురు భూమి స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నించారు. దీంతో నలమారెమ్మ రజక సంఘం తరఫున సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేశారు. దీనిపై ఆర్‌డీవో విచారణ జరిపి, ఈ భూమికి సెప్టెంబరు 1977లో చుక్క సన్యాసమ్మ పేరున డి.పట్టా ఇచ్చారని, అయితే పట్టాదారు ఇప్పటి వరకు ఎటువంటి సాగు చేయనందున పీఓటీ చట్టం ప్రకారం ఈ పట్టాను రద్దుచేయాలంటూ గత ఏడాది సెప్టెంబరులో అచ్యుతాపురం తహశీల్దార్‌ను ఆదేశించారు. కానీ ఇప్పటి వరకు సదరు పట్టాను రద్దు చేయలేదు. కానీ రజకులు మాత్రం అదే ప్రాంతంలో తమ వృత్తిని కొనసాగిస్తున్నారు. కాగా, ఆదివారం పట్టా పొందిన బంధువులు ఈ స్థలంలో మొక్కలు నాటేందుకు రాగా రజకులు అడ్డుకున్నారు. ఈ విషయం తెలిసిన వెంటనే పోలీసులు వెళ్లి వివాదాన్ని ఆపారు.

అపరిచితులకు ఆశ్రయం కల్పించొద్దు: సీఐ



బరడ సమీపంలో వాహన తనిఖీలు చేస్తున్న ప్రత్యేక బలగాలు, పక్కన సీఐ శ్రీనివాసరావు

ముంచంగిపుట్టు, సెప్టెంబరు 28, (ఆంధ్రజ్యోతి): అపరిచిత వ్యక్తులకు ఆశ్రయం కల్పించరాదని జి.మాడుగుల సీఐ శ్రీనివాసరావు అన్నారు. మావోయిస్టు పార్టీ ఆవిర్భావ వారోత్సవాల నేపథ్యంలో పోలీసులు అప్రమత్తమయ్యారు. మండలంలో గల మారుమూల లక్ష్మీపురం, బరడ పంచాయతీ పరిధిలో పలుచోట్ల ప్రత్యేక పోలీసు బలగాలు సీఐ ఆధ్వర్యంలో ఆదివారం ముమ్మర వాహన తనిఖీలు చేపట్టారు. అటుగా రాకపోకలు సాగిస్తున్న వాహనాలను ప్రయాణికులు లగేజీలను క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. అనుమానితులను ప్రశ్నించి విడిచి పెట్టారు. మారుమూల గ్రామాలకు, ఒడిశా వైపు వెళ్లే వాహనాలపై ప్రత్యేక దృష్టి సారించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ గ్రామాల్లో అనుమానాస్పదంగా ఎవరైనా సంచరిస్తున్నట్లు తెలిస్తే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక పోలీసు బలగాలు, స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

ఘనంగా షిర్డీసాయికి పూజలు



జయంతి కేక్ కటింగ్‌లో పాల్గొన్న భక్తులు

సీలేరు, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి) : జీకేవీధి మండలం సీలేరులో ఆదివారం షిర్డీసాయిబాబా జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పంచామృతాలతో అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఆలయ కమిటీ సభ్యులు వెంకటరావు, లక్ష్మణ్ ల ఆధ్వర్యంలో కేక్‌ను కట్ చేసి కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో బాబాను దర్శించుకున్నారు.

శ్రమదానంతో డ్రైనేజీ పనులు



వేంగడలో రాతికట్టులను కడుతున్న గిరిజనులు

అనంతగిరి, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వేంగడ పంచాయతీ కేంద్రంలోని మురుగు కాలువల్లో నీటిని మళ్లించేందుకు ఆదివారం స్థానిక మాజీ సర్పంచ్ కొండలరావు గిరిజనులతో కలిసి శ్రమదానంతో రాతికట్టులను నిర్మించారు. గ్రామంలో మురుగునీరు నిలిచిపోవడం రోగాల బారినపడున్నామని, ఈస్థితిలో నీరు నిల్వ లేకుండా తాత్కాలిక చర్యలు తీసుకున్నట్టు చెప్పారు. పంచాయతీలో రూ.8 లక్షల నిధులున్నా అధికారులు గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణంపై దృష్టిసారించడం లేదని ఆరోపించారు. గ్రామస్థులు సురేశ్, రామనాయుడు, గోవింద్, భీమన్న, ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

సీలేరు మీదుగా వెళ్లే ఆర్టీసీ నైట్ సర్వీసులు పునరుద్ధరణ

సీలేరు, సెప్టెంబరు 28 , (ఆంధ్రజ్యోతి) : జీకేవీధి మండలం సీలేరు మీదుగా నడిపే విశాఖపట్నం, భద్రాచలం, విశాఖపట్నం సీలేరు నైట్ హాల్టు , పాడేరు భద్రాచలం సర్వీస్‌లను ఆదివారం నుంచి పునరుద్ధరించినట్లు విశాఖ డిపో డీఎం మాధురి తెలిపారు. ఈ నెల 21 నుంచి 27 వరకు మావోయిస్టు ఆవిర్భావ వారోత్సవాలు పురస్కరించుకుని భద్రతా చర్యల్లో భాగంగా సీలేరు మీదుగా తిరిగే నైట్ సర్వీస్‌లను రద్దు చేశామన్నారు. అయితే శనివారం నుంచి మావోయిస్టు వారోత్సవాలు ముగియడంతో ఆదివారం నుంచి సీలేరు మీదుగా తిరిగే రాత్రి సర్వీసులను పునరుద్ధరించినట్టు డీఎం తెలిపారు.

6 నుంచి విలు విద్య పోటీలు

పాడేరురూరల్, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అక్టోబరు నెలలో నిర్వహించే మండల, డివిజన్, రాష్ట్ర స్థాయి విలువిద్య పోటీలను విజయవంతం చేయాలని ఎస్‌జీఎఫ్ జిల్లా సెక్రటరీలు పాంగి సూరిబాబు, కె.భవాని ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. పాడేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో అక్టోబర్ 6, 7 తేదీల్లో మండల స్థాయి, 8వ తేదీ నుంచి 11వ తేదీ వరకు డివిజన్ స్థాయి, 23వ తేదీ నుంచి 26వ తేదీ వరకు రాష్ట్ర స్థాయి ఆర్చరీ క్రీడా పోటీలను నిర్వహించనున్నామన్నారు. జిల్లా లో క్రీడాకారులు ముందుగా వారి పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు.

గల్లంతైన యువకుడి మృతదేహం లభ్యం

ముంచంగిపుట్టు, సెప్టెంబరు 28, (ఆంధ్రజ్యోతి): మండలంలో వనుగుమ్మ పంచాయతీ దొమినిపుట్టు గ్రామ సమీపంలో మత్స్యగెడ్డలో చేపల వేటకు వెళ్లి గల్లంతైన కె.నర్సింగ్ (28) అనే గిరిజన యువకుడి మృతదేహం ఆదివారం లభ్యమైంది. ఈ నెల 10 తేదీన చేపల వేటకు వెళ్లి గెడ్డలో నర్సింగ్ గల్లంతైన విషయం తెలిసిందే. స్థానికులు , విశాఖకు చెందిన ఎస్‌డీఆర్‌ఎఫ్ సహాయక బృందాలు సుమారు వారం రోజులు పాటు గాలింపులు చేపట్టారు. అయినా, ఫలితం మాత్రం కానరాలేదు. 18 రోజుల తరువాత గెడ్డలో తేలాడుతున్న మృతదేహం స్థానికుల కంట పడింది. గల్లంతైన నర్సింగ్ మృతదేహంగా గుర్తించి ఒడ్డుకు తీసుకువచ్చారు. రెవెన్యూ, పోలీస్ శాఖల ఆధ్వర్యంలో మృతదేహానికి పోస్టు మార్టం చేసి బాధిత కుటుంబ సభ్యులకు అప్పగించారు.



పాడేరులో రాజరాజేశ్వరిదేవి పూజల్లో పాల్గొన్న భక్తులు



శూలాల మహోత్సవంలో భవానీ మాలధారులు

ఆలయాలకు శరన్నవరాత్రుల శోభ

» కిటకిటలాడిన

మోదకొండమ్మ ఆలయం

పాడేరురూరల్, సెప్టెంబరు 28(ఆంధ్రజ్యోతి): ఉత్తరాంధ్ర ప్రజల ఆరాధ్య దైవం మోదకొండమ్మ ఆలయం ఆదివారం సాధారణ భక్తులతో పాటు భవానీ మాలధారులతో కిటకిటలాడింది..ఉదయం 5 గంటల నుంచి అమ్మవారి దర్శనానికి భక్తులు బారులుతీరారు. మైదాన ప్రాంతం నుంచి వచ్చిన వందలాది మంది భక్త లు అమ్మవారికి ఘటాలను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. మాలధారులకు ఆలయ కమిటీ ఛైర్మన్ మత్స్యరాస విశ్వేశ్వరరాజు ఆదేశాల మేరకు మధ్యాహ్నం కార్యదర్శి కిల్లు కోటిబాబు ఆధ్వర్యంలో ఉచిత అన్న ప్రసాద కార్యక్రమాన్ని చేపట్టారు. సుమారు 500 మంది అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు వంజంగి కాంతమ్మ, సల్లా రామకృష్ణ, కొణతాల సతీశ్‌కుమార్, కిల్లు చంద్ర మోహన్‌కుమార్, మహిళా సేవకులు పాల్గొన్నారు. పాడేరు ఘాట్‌లోని మోదాపల్లి జంక్షన్ వద్ద గల అమ్మ వారి పాదాల వద్దకు మైదాన ప్రాంతం నుంచి వందలాది మంది భక్తులు పూజలు చేపట్టారు.



పాడేరు అయ్యప్ప ఆలయంలో మహాచండీ అలంకరణలో మహాలక్ష్మి దేవి

మహాచండీ దేవిగా దుర్గాదేవి

పాడేరురూరల్: పూర్ణపుష్కల అయ్యప్ప స్వామి ఆలయంలో కొలువై ఉన్న మహాలక్ష్మి దేవి, ఉమానీలకంటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలోని రాజరాజేశ్వరి దేవి అమ్మవారు మహాచండీదేవిగా దర్శనమిచ్చారు. ఉమానీలకంఠేశ్వరస్వామి ఆలయంలో భక్తులకు ఆలయ ధర్మకర్త కొట్టగుళ్లి సింహాచలం నా య ు డ ు ఆధ్వర్యంలో ఆలయ కమిటీ, ఉత్సవ కమిటీ, ఆధ్యాత్మిక సేవా బృంద సభ్యు లు తీర్థప్రసాదాల ను పంపిణీ చేశారు. మహాలక్ష్మి దేవి ఆలయంలో ఆదివారం సాయంత్రం మహిళలు అ ధిక సంఖ్యలో పాల్గొని మహాచండి దేవికి కుంకుమ అభిషేకాలు నిర్వహించారు. భక్తులకు ఆలయ ధర్మకర్త కొట్టగుళ్లి సుబ్బారావు ఆధ్వర్యంలో తీర్థప్రసాదాలను అందించారు.



మోదకొండమ్మవారి ఆలయంలో అన్నప్రసాదం స్వీకరిస్తున్న భవానీలు

ఘనంగా శూలాల మహోత్సవం

ఉమానీలకంఠేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం భవానీ మాలధారుల శూలాల మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆల య ధర్మకర్త కొట్టగుళ్లి సింహాచలంనాయుడు ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. వందలాది మంది భవానీలు శూలాలను ధరించి పట్టణంలో భారీ ఊరే గింపు చేపట్టారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అగ్నిగుండం తొక్కారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు కొట్టగుళ్లి రమాదేవి, ప్రధాన కార్యదర్శి ఉప్పల వెంకటరత్నం, ఆలయ ప్రధాన అర్చ కులు రామన్ పంతులు, అధ్యక్షులు కొట్టగుళ్లి రామారావు, కె.భాగ్యలక్ష్మి, దేశిది బాబూరావు, దాసరి నాగు పాల్గొన్నారు.

చింతపల్లి: స్థానిక రంగాసెంటర్‌లో దుర్గాదేవిని ఆదివారం ఏపీటీడీసీ డైరెక్టర్ కిల్లు రమేశ్ నాయుడు దర్శించుకున్నారు. ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. సాయంత్రం భవానీలు భజనలు నిర్వహించారు. అర్చకుడు జగన్ పాల్గొన్నారు.



దుర్గాదేవిని దర్శించుకున్న ఏపీటీడీసీ డైరెక్టర్ కిల్లు రమేశ్ నాయుడు

ఉచిత వైద్య శిబిరం



కొయ్యూరులో మెగా మెడికల్ క్యాంప్ నిర్వహిస్తున్న దృశ్యం

కొయ్యూరు, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కొయ్యూరు వరాహగిరిపై వెలసిన కనకదుర్గ ఆలయంలో ఆలయ వంశపారంపర్య ధర్మకర్త ఎంవీవీ ప్రసాద్ అనిశెట్టి చిరంజీవి మేడిబోయిన చక్రరావుల ఆధ్వర్యంలో అమ్మవారికి పూజలు నిర్వహించారు. అలాగే, ఆదివారం ఆలయ కమిటీ సహకారంతో ప్రత్తిపాడుకు చెందిన దేవర్ష హాస్పిటల్ ఆధ్వర్యంలో వైద్యులు డి. విజయ, బి. అంజనాయక్ సుమారు 1000 మందికి ఉచిత వైద్య సేవలందించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలలో ఆలయ ధర్మకర్త ఎంవీవీ ప్రసాద్, సర్పంచ్ బాలరాజు, ఆలయ కమిటీ ప్రతినిధులు మేడిబోయిన చిన్న చిరంజీవి, తవుడుబాబు, దేముడు, అశోక్, నాగేశ్వరరావు, రాజేశ్, ధనుశ్, సత్తిబాబు, బూర్గులయ్య పాల్గొన్నారు.

సుండ్రుపుట్టులో అభివృద్ధి పనులకు శ్రీకారం



సీసీరోడ్డు, డ్రైనేజీల నిర్మాణాలను ప్రారంభించిన సర్పంచ్ ఉషారాణి

పాడేరురూరల్, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి):పాడేరు మేజర్ పంచాయతీ సుండ్రుపుట్టు రామాలయంవీధిలో అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ, రహదారులకు పంచాయతీ సర్పంచ్ కొట్టగుళ్లి ఉషారాణి, ఆమె సోదరుడు టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కొట్టగుళ్లి సుబ్బారావు చొరవతో మోక్షం లభించనుంది. ఈ వీధిలో నిత్యం దుర్గంధంతో స్థానికులు ఇబ్బంది ఎదుర్కొన్నారు. ఈ విషయాన్ని గుర్తించిన సర్పంచ్ ఉషారాణి యుద్ధ ప్రాతిపదికన పంచాయతీ, ఉపాధి పథకం నిధులు రూ. 37 లక్షల నిధులతో సీసీ రోడ్డుతో పాటు రామాలయం నుంచి మెయిన్ రోడ్డు వరకు ఇరువైపులా సైడ్‌కాలువలు నిర్మాణానికి ఆదివారం శ్రీకారం చుట్టారు. పనులు ప్రారంభించిన సర్పంచ్ ఉషారాణికి సుండ్రుపుట్టు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు, పెసాకమిటీ సభ్యులు బి.ధనలక్ష్మి, గోపాల్, రాము, కాంట్రాక్టర్ సుర్ల నూకరాజు, గ్రామ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

ఆత్మ రక్షణకు కరాటే దోహదం

జి.మాడుగుల, సెప్టెంబరు 28 (ఆంధ్రజోతి) : కరాటే ఆత్మరక్షణకు దోహదపడుతుందని కరాటే అకాడమి చీఫ్ బాకూరి పాండురాజు అన్నారు. మండలంలోని వంజరి పంచాయతీ గొప్పులపాలెంనకు చెందిన కరాటే మాస్టర్ వంతల చైతన్యను ఆదివారం సన్మానించారు. ఈ సందర్భంగా పాండురాజు మాట్లాడుతూ.. మహిళల రక్షణ, ఆత్మస్థైర్యానికి కరాటే ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. కరాటే ఇన్‌స్ట్రక్టర్స్ సురేశ్, అ ప్పన్న, సూర్యప్రకాశ్, స్టాలిన్, కామేశ్, బాబూరావు పాల్గొన్నారు.

‘ప్రజలను మభ్య పెట్టేందుకే వైసీపీ డిజిటల్ బుక్ డ్రామా’



మాట్లాడుతున్న ప్రసాద్ తదితరులు

కొయ్యూరు, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): ప్రజా ప్రతినిధులుగా ఎన్నికైన వైసీపీ నేతలు అసెంబ్లీకి వెళ్లి సమస్యలపై లేవనెత్తకుండా ప్రజలను మరోసారి మభ్యపెట్టేందుకు డిజిటల్ బుక్ డ్రామా తెరపైకి తెస్తున్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎంవీవీ ప్రసాద్ ధ్వజమెత్తారు. ఆదివారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. వైసీపీ పాలనలో జరిగిన అఘాయిత్యాలపై టీడీపీ యువనేత లోకేశ్ రెడ్‌బుక్‌ను తీసుకువస్తే అప్పట్లో విమర్శించిన వారు ఇప్పుడు డిజిటల్ బుక్ అనడంతో ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుతో పాటు అచ్చెంనాయుడు, అయ్యన్నపాత్రుడుల తదితర నేతలతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులను వైసీపీ పాలనలో అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేశారన్నారు. తిరిగి ప్రస్తుతం కక్ష రాజకీయాలకు వైసీపీ డిజిటల్‌బుక్ తెస్తుందని ఆయన ఆరోపించారు. ప్రజల సొమ్మును వేతనాలుగా తీసుకుంటూ వారినే మభ్యపెట్టాలని చూడడం తగదని వైసీపీ నేతలకు ఆయన సూచించారు. రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి బాటలో నడిపించేందుకు వీలుగా ఆ పార్టీ నాయకులు నడుచుకోవాలని ప్రసాద్ సూచించారు. ఈ కార్యక్రమంలో నేతలు బాచి, రాజు, కొయ్యూరు, రాజేంద్రపాలెం సర్పంచ్‌లు బాలరాజు, సింహాచలం, బూర్గులయ్య, చిరంజీవి పాల్గొన్నారు.

దసరా ఉత్సవాలకు ఏర్పాట్లు



పాడేరు మెయిన్‌రోడ్డులో ప్రతిష్ఠించనున్న దుర్గాదేవి

పాడేరురూరల్, సెప్టెంబరు 28(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని మెయిన్ బజారులో ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో దసరా ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. సోమవారం నుంచి నిర్వహించనున్న ఈ ఉత్సవాలకు ఆదివారం ఉదయానికి దుర్గాదేవి విగ్రహాన్ని కమిటీ ప్రతినిధులు పాడేరుకు తరలించారు. మండపాన్ని సిద్ధం చేశారు. సోమవారం ఉదయం 9 గంటలకు అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠించనున్నామని ఉత్సవ కమిటీ గౌరవాధ్యక్షుడు వెయ్యాకుల సత్యనారాయణ, కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు ఏరువాక వెంకటరమణ, యాదగిరి శ్రీనివాస్ కోరారు.



ఉత్సవాలకు సిద్ధమైన మండపం

ఎకో టూరిజం పేరిట మా పొట్ట కొట్టొద్దు

» మాడగడ సన్‌రైజ్ వ్యూ పాయింట్ వద్ద

నిరుద్యోగ యువత, గిరిజనుల ఆందోళన

అరకులోయ, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): ఎకో టూరిజం పేరిట అటవీశాఖ మాడగడ సన్‌రైజ్ వ్యూ పాయింట్‌ను స్వాధీనం చేసుకుంటే సహించేదిలేదని మాడగడ సన్‌రైజ్‌వ్యూపాయింట్ వద్ద జీవనోపాధి పొందుతున్న వందలాది మంది నిరుద్యోగ గిరిజన యువతీ, యువకులు, గిరిజనులు స్పష్టం చేశారు. ఆదివారం మాడగడ సన్‌రైజ్‌వ్యూపాయింట్ ఎదుట ఎకో టూరిజం.. మాకొద్దు- మా పొట్టలు కొట్టొద్దు ప్లకార్డులతో నిరసన తెలిపారు.ఈ సందర్భంగా మాడగడ పెసా కమిటీ ఉపాధ్యక్షుడు బాలరాజు మాట్లాడుతూ, పర్యాటక సీజన్ ప్రారంభం కావడంతో ఈ వ్యూపాయింట్ వద్ద సుమారు 670 మందికి పైగా రోజూ జీవనోపాధి పొందుతున్నారని తెలిపారు. అయితే, వీరి పొట్టకొట్టేందుకు అటవీ శాఖ అధికారులు చర్యలు తీసుకోవడం అన్యాయమన్నారు. గత నాలుగేళ్ల నుంచి మాడగడ, పకనగుడ తదితర గ్రామాల గిరిజనులు పర్యాటకులకు కనీస సౌకర్యాలు కల్పిస్తూ దుకాణాలను ఏర్పాటుచేసుకుని ఉపాధి పొందుతున్నారన్నారు. ఇప్పుడు అటవీశాఖ ఎకో టూరిజం పేరిట వ్యూపాయింట్‌ను దక్కించుకుని పదుల సంఖ్యలో మాత్రమే ఉపాధి అవకాశాలు కల్పిస్తామనడం సరికాదన్నారు. ధింసా కళాకారులు మెడలో ప్లకార్డులు ధరించి నిరసన వ్యక్తంచేశారు. ఇకనైనా కలెక్టర్, ఐటీడీఏ పీవో స్పందించి మాడగడ సన్‌రైజ్‌వ్యూపాయింట్ గతం మాదిరిగానే పంచాయతీ ఆధ్వర్యంలోనే నిర్వహించేలా చూడాలని డిమాండ్ చేశారు. అలాగే, మాడగడ సన్‌రైజ్ వ్యూపాయింట్ ఉన్న స్థలాన్ని పలువురు గ్రామస్థులకు డీ పట్టాలు ప్రభుత్వం మంజూరుచేసిందన్నారు.



నిరసన తెలుపుతున్న సన్‌రైజ్ వ్యూపాయింట్ వద్ద ఉపాధి పొందుతున్న గిరిజనులు

దేశం కోసం భగత్‌సింగ్ ప్రాణ త్యాగం



భగత్ సింగ్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న గిరిజన సమాఖ్య నాయకులు

పాడేరురూరల్, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): దేశం కోసం భగత్‌సింగ్ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించినట్టు వక్తలు అన్నారు. పాడేరులో స్వాతంత్ర్య సమర యోధుడు భగత్ సింగ్ 118వ జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడా రాధాకృష్ణ ఆధ్వర్యంలో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మూల్ నివాసి సంఘ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కర్ణవైకుమార్, ప్రవీణ్, బన్నీ, తనీశఖ తదితరులు పాల్గొన్నారు. ఏఐఎస్‌ఎఫ్ జిల్లా కన్వీనర్ కె.రాజశేఖర్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆయన ఆశయాల సాధనకు విద్యార్థులు కృషి చేయాలన్నారు. అనంతరం అసమానతలు లేని సమాజం కోసం అలుపెరగని పోరాటాలు చేస్తామని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో తనీష్ పాల్గొన్నారు.

‘డొంకరాయి’ నుంచి నీటి విడుదల పెంపు



జలాశయం నుంచి రెండు గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్న దృశ్యం

సీలేరు, సెప్టెంబరు 28 , (ఆంధ్రజ్యోతి) : సీలేరు కాంప్లెక్సు పరిధిలోని డొంకరాయి జలాశయం నుంచి నీటి విడుదలను ఆదివారం ఉదయం నుంచి 3 వేల క్యూసెక్కుల నుంచి 5 వేలకు పెంచినట్లు జెన్ కో అధికారులు తెలిపారు. జలాశయం పూ ర్తి స్థాయి నీటి మట్టం 1037 అడుగులు కాగా, శనివారం సాయంత్రానికి 1035.60 అడుగులకు చేరుకోవడంతో జలాశయం ప్రమాదస్థాయికి చేరుకోకుండా 1035.60 వద్ద నీటి మట్టం స్థిరంగా కొనసాగేలా దిగువకు 3 వేల క్యూసెక్కులను విడులచేశారు. అయితే, ఎగువన కురుస్తున్న వర్షాలకు ఇన్‌ఫ్లో పెరుగుతున్న నేప థ్యంలో ఆదివారం ఉదయానికి జలాశయం నీటి మట్టం 1035.70 అడుగులకు చేరడంతో అధి కారులు నీటికి కిందకు విడుదల చేస్తున్నారు. జలాశయంలోని ఏడవ నం బర్ గేటు ను 2.90 అడుగులు ఎత్తి 3 వేల క్యూసెక్కులు, ఆరోనంబర్ గేటు ద్వారా 1.84 అడు గులు ఎత్తి 2 వేల క్యూసెక్కులు మొత్తంగా 5 వేల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. డొంకరాయి జలాశయానికి9 వేల క్యూసెక్కుల వరకు వలసగెడ్డ, పాలగెడ్డ, మంగంపాడు వాగుల నుంచి, సీలేరు జలవిద్యుత్ కేంద్రంలో విద్యుత్ ఉత్పత్తి అనంతరం విడుదలైన నీరు (ఇన్‌ఫ్లో) వచ్చి చేరుతోంది.

విద్యుత్ ట్రూఅప్ ఛార్జీలు తిరిగి చెల్లించాలి: సీపీఎం

పాడేరురూరల్, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): ట్రాన్స్‌కో 2024-25లో ట్రూఅప్ ఛార్జీలు పేరిట వసూలు చేసిన రూ. 2,758 కోట్లను తిరిగి వినియోగదారులకు చెల్లించాలని సీపీఎం జిల్లా కమిటీ కార్యదర్శి పి.అప్పలనర్స డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ యూనిట్‌కు 13 పైసలు చొప్పున ఏడాది కాలంలో తిరిగి వినియోగదారులకు చెల్లించాలని నియంత్రణ మండలి ఆదేశాలు ఇవ్వడం సరైనదే అన్నారు. అయితే, ప్రతీ నెలా వినియోగించుకుంటున్న యూనిట్‌పై తదుపరి నెలల బిల్లులో 40పైసలు చొప్పున ముందుగానే రూ. 2,758 కోట్లను వినియోగదారుల నుంచి అక్రమంగా ఇంధన సర్దుబాటు చార్జీల పేరుతో వసూలు చేశారన్నారు. ఇది ఇది అన్యాయమన్నారు. అలాగే, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 15 నెలల కాలంలోనే రూ. 15,485 కోట్లను సర్దుబాటు చార్జీల పేరుతో వినియోగదారులపై భారాన్ని మోపిందని ఆరోపించారు. ఈ సర్దుబాటు చార్జీల విధానాన్ని రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

గౌరీపట్నం రూట్లో ట్రాఫిక్ కష్టాలు

... 5వ పేజీ తరువాయి

ఇటు నుంచి వెళ్లే వాహనాలు కూడా గౌరీపట్నం మీదుగానే నడుస్తుండడంతో ఈ మార్గంలో రద్దీ పెరిగిపోయింది. ఇది అసలే ఇరుకుగా వున్న సింగిల్ లేన్ కావడం, రెండువైపులా అ పంటపొలాలు ఉండడంతో వాహనాలు ఎదురైతే సులభంగా తప్పుకునే అవకాశం లేదు. దీంతో ఎక్కడపడితే అక్కడ ట్రాఫిక్ స్తంభిస్తున్నది. దీంతో చోడవరం నుంచి వడ్డాది చేరుకోవడానికి ఎంత సమయం పడుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. పోలీసులు సైతం పట్టించుకునే పరిస్థితి లేకపోయింది. కాగా విజయరామరాజుపేట కాజ్‌వే పనులు పునరుద్ధరణ పనులు మొదలయ్యాయి. ఇది పూర్తికావడానికి వారం రోజులు పట్టే అవకాశం వుంది. అప్పటి వరకు గౌరీపట్నం మార్గంలో వాహనాదాలకు ఇక్కట్లు తప్పవు.

వడ్డాది వంతెనపై ట్రాఫిక్ జామ్



నిలిచిపోయిన వాహనాలు

బుచ్చెయ్యపేట సెప్టెంబరు 28 (ఆంధ్ర జ్యోతి): మండలంలోని వడ్డాది వంతెనపై ఆదివారం పలుమార్లు ట్రాఫిక్ స్తంభించింది. వారపు సంతను ప్రధాన రహదారిపై నిర్వహించడం, రెండో తేదీన దసరా పండుగ సందర్భంగా వ్యాపారులు, కొనుగోలుదారులు అధిక సంఖ్యలో రావడంతో ఈ సమస్య ఏర్పడింది. వంతెన మీద నుంచి మాడుగుల రోడ్డు వరకు వాహనాలు నిలిచిపోవడంతో ప్రయాణికులు ఇబ్బంది పడ్డారు.

రోడ్డు ప్రమాదంలో నేవీ ఉద్యోగి మృతి

... 5వ పేజీ తరువాయి

సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలిలా వున్నాయి. కర్నూలు నగరంలోని కృష్ణానగర్ ప్రాంతానికి చెందిన పి.రఘురామిరెడ్డి నేవీలో ఉద్యోగం చేస్తున్నారు. కొంతకాలం నుంచి హైదరాబాద్ నగర శివారులోని అల్మాస్‌గుడ వినాయక హిల్స్‌లో నివాసం వుంటున్నారు. వ్యక్తిగత పనిమీద విశాఖపట్నం వచ్చిన ఆయన ఆదివారం మధ్యాహ్నం ద్విచక్ర వాహనంపై జాతీయ రహదారి మీదుగా రాజమహేంద్రవరం వైపు వెళుతున్నారు. ఎలమంచిలి మండలం పులపర్తి జంక్షన్ వద్ద రోడ్డు దాటుతున్న పులి మల్లికార్జున్ అనే స్థానికుడిని బలంగా ఢీకొన్నారు. దీంతో ద్విచక్రవాహనం అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొన్నది. రఘురామిరెడ్డికి నుదుటిపై బలమైన గాయం కావడంతో అక్కడికక్కడే మృతిచెందారు. మల్లికార్జున్‌కు తీవ్రగాయాలయ్యాయి. ఇతనిని ఎలమంచిలి సీహెచ్‌సీకి తరలించి, ప్రథమ చికిత్స అనంతరం అనకాపల్లి ఎన్టీఆర్ ఆస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న ఎలమంచిలి రూరల్ పోలీసులు సంఘటన స్థలానికి వచ్చి, మృతునివద్ద లభించిన ఆధారాలతో కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి చెప్పారు.

రహదారుణం!

... 5వ పేజీ తరువాయి



ఎం.కోడూరు వద్ద ఆనవాళ్లు లేని తారు రోడ్డు

ఎంత లోతు వుందో అంచనా వేయలేక ద్విచక్ర వాహన దారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఆటోలు, కార్లు, వ్యాన్ల విడిభాగాలు దెబ్బతింటున్నాయి. మొత్తం మీద ప్రయాణికుల ఒళ్లు హూనం అవుతున్నది. రాత్రిపూట దగ్గరకు వచ్చే వరకు గోతులు కనిపించక పోవడంతో ప్రమాదాలబారిన పడుతున్నారు. ఈ రహదారి మీదుగా రాకపోకలు సాగించే వారిలో ఎక్కువ మంది మాడుగుల మండలంతోపాటు అల్లూరి జిల్లా పాడేరు ప్రాంతానికి చెందిన వారు వుంటారు. ఈ రోడ్డు అభివృద్ధికి అధికారులు గతంలో టెండర్లు పిలిచి, కాంట్రాక్టర్‌కు అగ్రిమెంట్ చేశారు. కొంతమేర పనులు చేసిన తరువాత బిల్లులు మంజూరు కాకపోవడంతో కాంట్రాక్టర్ పనులు ఆపేసినట్టు తెలిసింది. కొత్తగా రోడ్డు వేయడం అటుంచి... కనీసం గోతులనైనా అధికారులు పూడ్చించాలని వాహనదారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

మహాచండీదేవి అలంకరణలో దుర్గమ్మ



మహాచండీదేవిగా దుర్గమ్మ

నర్సీపట్నం, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): దుర్గామల్లేశ్వరస్వామి ఆలయంలో అమ్మవారిని మహాచండీ దేవిగా అలంకరించారు. దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం మహాచండీదేవి అవతారంలో ఉన్న దుర్గమ్మను భక్తులు దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేశారు. సోమవారం సరస్వతీదేవి అలంకరణలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని ఆలయ కమిటీ ఛైర్మన్ జంప నాగేంద్రరాజు తెలిపారు. పిల్లలతో సరస్వతీ దేవికి పూజలు చేయించి వారికి పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేస్తామని తెలిపారు. సాయంత్రం జ్యోతిర్లింగార్చన, అభిషేకాలు ఉంటాయని తెలిపారు.



కొత్తకోటలో చండీ రూపంలో అమ్మవారు

రావికమతం: దసరా నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా కొత్తకోట దుర్గా దేవి ఆలయంలో అమ్మవారు ఆదివారం మహాచండీదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ప్రధాన అర్చకులు వేపా రామకృష్ణ కిశోర్ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేకంగా పూజలు చేశారు. కొత్తకోటతో పాటు పరిసర గ్రామాలకు చెందిన భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గోత్ర నామాలతో ప్రత్యేక పూజాది కార్యక్రమాలు నిర్వహించారు.

మూతపడిన పశు వైద్య కేంద్రం



మూతబడి ఉన్న పశు వైద్య కేంద్రం ఇదే

నాతవరం, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని పశు వైద్య కేంద్రం మూతపడడంతో పాడి రైతులు అవస్థలు పడుతున్నారు. ఇక్కడ పని చేసిన వైద్యాధికారి, సిబ్బంది జూన్‌లో బదిలీపై వెళ్లడంతో పశు వైద్య కేంద్రం మూత పడింది. దీనిపై గతంలో పత్రికల్లో వచ్చిన కథనాలపై జిల్లా పశు సంవర్థక శాఖ అధికారులు స్పందించి సరుగుడు గుమ్మిడిగొండ, వైడిపేట సచివాలయాలకు చెందిన వెటర్నరీ అసిస్టెంట్‌లను డిప్యుటేషన్‌పై వారంలో ఒక్కొక్కరికి రెండు రోజుల చొప్పున ఇక్కడి పశు వైద్య కేంద్రం బాధ్యతలు అప్పగించారు. వారు కూడా రాకపోవడంతో ఈ పశు వైద్య కేంద్రం తెరచుకోవడం లేదు. దీంతో మండలంలో రైతులకు చెందిన పశువులకు సరైన వైద్యం అందడం లేదు. ఇకనైనా అధికారులు స్పందించి పశు వైద్య కేంద్రానికి పూర్తిస్థాయి వెటర్నరీ డాక్టర్, సిబ్బంది నియమించాలని రైతులు కోరుతున్నారు.

భగత్‌సింగ్‌కు ఘన నివాళులు



భగత్‌సింగ్ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న తాతయ్యబాబు

బుచ్చెయ్యపేట, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వడ్డాది గ్రామంలో ఆదివారం భగత్‌సింగ్‌కు ఘనంగా నివాళులు అర్పించారు. రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్, టీడీపీ జిల్లా అధ్యక్షుడు బత్తుల తాతయ్యబాబు భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న వయసులోనే దేశం కోసం ప్రాణాలర్పించిన విప్లవ యోధుడు భగత్‌సింగ్ అని కొనియాడారు. భగత్‌సింగ్‌ను యువత ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు దొండా నరేశ్, దొండా రమేశ్, ఆకుల నాగేశ్వరరావు, వియ్యపు నాగరాజు పాల్గొన్నారు.

కనకదుర్గమ్మ ఆలయాల్లో కుంకుమ పూజలు



ఏఎల్ పురంలో పూజలు చేస్తున్న మహిళలు

కృష్ణాదేవిపేట, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): గొలుగొండ మండలంలోని ఏఎల్ పురం, పాతకృష్ణాదేవిపేట, చోద్యం, లింగంపేట తదితర గ్రామాల్లోని ఆలయాల్లో దేవీ నవరాత్రులను పురస్కరించుకుని ఆదివారం కుంకమ పూజలు నిర్వహించారు. ప్రధానంగా ఏఎల్ పురం గొల్లవీధిలోని కనకదుర్గ ఆలయం వద్ద పురోహితులు దక్షిణామూర్తి ఆధ్వర్యంలో 108 మంది దంపతులతో త్రిపుర సుందరీదేవి అవతారంలో ఉన్న అమ్మవారికి ప్రత్యేకంగా కుంకమ పూజలు నిర్వహించారు. అనంతరం చిన్నారులతో సామూహిక అక్షరాభ్యాసాలు చేయించారు.

మోదకొండమ్మ ఆలయానికి పోటెత్తిన భక్తులు



ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

మాడుగుల, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): మోదకొండమ్మ అమ్మవారి ఆలయానికి ఆదివారం భక్తులు పోటెత్తారు. వేకువజాము ఆరు గంటల నుంచి అమ్మవారిని అలంకరించి కుంకుమ పూజలు, అభిషేకాలు చేశారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. అలాగే ప్రతీ ఏడాది మాదిరిగా నవరాత్రి ఉత్సవాలతో పాటు చండీ యాగానికి భవానీ మాలలు ధరించిన ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన భక్తులు విజయవాడ వెళ్లడానికి ముందు మోదకొండమ్మ అమ్మవారిని దర్శించుకునేందుకు వేలాదిగా తరలివచ్చారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ కమిటీ ఛైర్మన్ పుప్పాల అప్పలరాజు పర్యవేక్షణలో కమిటీ సభ్యులు అన్ని ఏర్పాటు చేశారు. అలాగే దుర్గాదేవి ఆలయాల్లో అమ్మవారికి కుంకుమ పూజలు నిర్వహించారు. భక్తులకు ఆలయంలో అన్న సంతర్పణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

చికెన్ ధరలు	
బ్యాగ్	రూ.లలో
రైతు ధర	115.00
లైవ్ ధర	135.00
విత్ స్కిన్	240.00
స్కిన్ లెస్	250.00

కోడి గుడ్లు (నెక్)	
వంద గుడ్లు	రూ.లలో
విశాఖపట్నం	530
విజయనగరం	534
శ్రీకాకుళం	534

అరకొర బస్సులు.. ప్రయాణికుల ఇక్కట్లు

- అంతంతమాత్రంగానే తిరుగుతున్న ఆర్టీసీ సర్వీసులు
- విజయరామరాజుపేట కాజ్‌వే కొట్టుకుపోవడంతో బస్సుల రద్దు
- నెల రోజులుగా మాడుగుల వాసులకు తప్పని ప్రయాణ కష్టాలు
- సమస్య తెలిపినా పట్టించుకోని అధికారులు, పాలకులు



బస్సు రావడంతో ఆత్రుతగా ఎక్కుతున్న ప్రయాణికులు



మాడుగుల కేంద్రంలో బస్సుల కోసం నిరీక్షిస్తున్న ప్రయాణికులు

మాడుగుల, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): మాడుగులకు ఆర్టీసీ బస్సు సర్వీసులు నిలిపివేయడంతో పలు గ్రామాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తుఫాన్‌కు విజయరామరాజుపేట వద్ద గల కాజ్‌వే కొట్టుకుపోవడంతోగత నెల రోజులుగా విశాఖ, అనకాపల్లి పట్టణ ప్రాంతాల నుంచి మండల కేంద్రానికి వచ్చే బస్సు సర్వీసులు చాలా మేరకు రద్దు చేశారు. దీంతో అరకొర సర్వీసులతో జనాలు అవస్థలు ఎదుర్కొంటున్నారు. పత్రికల్లో కథనాలు వచ్చినప్పటికీ అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకోకపోవడంపై స్థానికులు తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు.

విజయరామరాజుపేట వద్ద గల కాజ్‌వే కొట్టుకుపోవడంతో మాడుగులకు నడిపే బస్సు సర్వీసులను కుదించి రెండు, మూడు సర్వీసులను మాత్రమే పరిమితం చేశారు. దీంతో ఈ ప్రాంత ప్రజలు చోడవరం, అనకాపల్లి, విశాఖ పట్టణ ప్రాంతాలకు వివిధ అవసరాలకు వెళ్లేందుకు నానా అవస్థలు పడుతున్నారు. బస్సుల కోసం గంటల తరబడి నిరీక్షించినా ఫలితం లేకపోతోంది.

అలాగే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించినా ప్రయోజనం లేకపోతోందని వాపోతున్నారు. మాడుగుల నుంచి 18 కిలోమీటర్ల దూరం కలిగిన చోడవరం ప్రయాణం విజయరామరాజుపేట మీదుగా అర గంట ప్రయాణం చేయాలి. కానీ, గౌరీపట్నం మీదుగా చోడవరం 24 కిలోమీటర్లు దూరం ఉంటుంది. దీంతో గంటకు పైగా ప్రయాణం సాగించాల్సి వస్తోంది. గతంలో ఆటో యజమానులు రూ.30 వసూలు చేసే చార్జీని ప్రస్తుతం రూ.50 చేయడంతో ప్రయాణికులు లబోదిబోమంటున్నారు. డబ్బులతో పాటు సమయం కూడా వృథా అవుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యను స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్దామన్నా, ఆయన తన సొంత గ్రామం వెన్నెలపాలెంలో ఉంటున్నారని పలువురు వాపోయారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు ఈ సమస్యపై తక్షణమే స్పందించి తమ ఇబ్బందులు తొలగించాలని ప్రయాణికులు వేడుకుంటున్నారు.



ఆటోలు ఖాళీగా ఉన్నా బస్సుల కోసం చూస్తున్న ప్రయాణికులు

ఉత్తరవాహిని మార్గం.. గోతుల మయం!

- అడుగడుగునా గతుకులు.. ప్రయాణానికి ఫీట్లు!
- వర్షం కురిస్తే గోతుల్లో నీరు చేరి చెరువుల్లా దర్శనం
- లింగాపురం గ్రామస్థులకు ఈ రోడ్డే ఆధారం
- భక్తులు, గిరిజనులు రాకపోకలకు నరకం

బలిఘట్టం ఉత్తరవాహినికి వెళ్లే మార్గాలు అధ్వానంగా తయారయ్యాయి. అడుగడుగునా గతుకులు పడ్డాయి. వర్షం పడితే గోతుల్లో నీరు చేరి చెరువుల్లా మారుతున్నాయి. ఫలితంగా ఈ దారుల్లో ప్రయాణం ప్రత్యక్ష నరకాన్ని తలపిస్తున్నది.



బలిఘట్టం ఉత్తరవాహినికి వెళ్లే రహ'దారి'లో వాహన చోదకుడి ఫీట్లు

నర్సీపట్నం, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): లింగాపురం, ఉత్తరవాహిని, మునిసిపాలిటీ కంపోస్ట్ యార్డుకు వెళ్లాలంటే రెండు రహదారులు ఉన్నాయి. వీటిలో అగ్నిమాపక కేంద్రం పక్క నుంచి ఒకటి.. బలిఘట్టం పాత పంచాయతీ వైపు మరో మార్గం. ఈ రెండు రహదారులూ కోతకు గురై గోతులు ఏర్పడ్డాయి. దీంతో ద్విచక్ర వాహనాలపై రాకపోకలు సాగించే వారు నానా అవస్థలు పడుతున్నారు. అలాగే 450 మంది జనాభా ఉన్న లింగాపురం గిరిజన గ్రామం నుంచి నర్సీపట్నం రావా లంటే ఈ రహదారుల మీదుగానే రాకపోకలు సాగించాలి. గ్రామస్థులు నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్న బయపురెడ్డిపాలెం వెళ్లి రేషన్ బియ్యం తెచ్చుకోవాలంటే గొయ్యిలు పడిన రోడ్డు మీద నుంచి వెళ్లాల్సి వస్తున్నది.

అదే విధంగా ఉత్తరవాహిని తీరంలో ఉన్న పాలకపాటి గురుదేవుల ఆశ్రమం, సత్యనారాయణస్వామి ఆలయానికి వెళ్లే భక్తులు కూడా తీవ్రమైన అవస్థలు పడుతున్నారు. అక్టోబరులో వచ్చే కార్తీక మాసంలో ఉత్తరవాహిని వద్ద వనభోజనాలకు వివిధ ప్రాంతాల నుంచి వస్తుంటారు. కార్తీకమాసంలోని నాలుగు ఆదివారాలు ఉత్తరవాహిణి కిక్కిరిసి పోతుంది. భక్తులు ఉత్తరవాహినిలో పుణ్య స్నానాలు ఆచరించి శ్రీబ్రహ్మలింగేశ్వరస్వామిని దర్శించుకుంటారు. సత్యనారాయణస్వామి ఆలయానికి కూడా భక్తులు రద్దీ పెరుగుతుంది. ఉత్తరవాహిణికి వెళ్లే రెండు మార్గాలు అధ్వానంగా తయారు కావడంతో భక్తులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు తక్షణమే స్పందించి ఈ రెండు రహ'దారులను'అభివృద్ధి చేసి ప్రయాణానికి ఇబ్బందులు లేకుండా చూడాలని వాహన చోదకులు, లింగాపురం గ్రామస్థులు వేడుకుంటున్నారు.

వడ్డాదిలో అన్నసమారాధన

బుచ్చెయ్యపేట, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వడ్డాది కొత్తూరు గ్రామంలో ఆదివారం అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ బత్తుల తాతయ్యబాబు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అధికంగా భక్తులు పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ సంస్థ సభ్యుడు ఎస్.శ్రీరామమూర్తి, టీడీపీ వడ్డాది అధ్యక్షుడు డి.నరేశ్, తెలుగు యువత మండల అధ్యక్షుడు ఎస్.రమేశ్, మాజీ ఉప సర్పంచ్ ఎస్.శ్రీనివాసరావు, వైసీపీ నేత నారాయణమూర్తి అమ్మవారిని దర్శించుకున్నారు.

దేవరాపల్లిలో...

దేవరాపల్లి, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని నాయుడువీధిలో దుర్గాదేవీ ఉత్సవాల్లో భాగంగా ఆదివారం అన్న సమారాధనను ఏర్పాటు చేశారు. ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, టీడీపీ మండల అధ్యక్షుడు పి.వెంకటరమణ, జలాశయ ఛైర్మన్ పాత్రునాయుడు కార్యక్రమాన్ని ప్రారంభించారు. అధిక సంఖ్యలో భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు. నాయకులు మహేశ్వరీనాయుడు, కృష్ణమూర్తి, సూర్యనారాయణ, పేరు నాయుడు, డి.శంకరు, అబద్ధం పాల్గొన్నారు.

గోవాడ చెరకు రైతుల సమస్యలపై పోరాడతాం

- వైసీపీ జిల్లా అధ్యక్షుడు గుడివాడ అమర్‌నాథ్




డిజిటల్ క్యూ ఆర్ కోడ్‌ను విడుదల చేస్తున్న అమర్‌నాథ్, నాయకులు

చోడవరం, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): గోవాడ చెరకు రైతుల సమస్యలపై పోరాడతామని వైసీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి గుడివాడ అమర్ తెలిపారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం నియోజకవర్గ ముఖ్య నేతలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గోవాడ ఫ్యాక్టరీ క్రషింగ్ ముగిసి నెలలు గడుస్తున్నా రైతుల బకాయిల విషయంలో ప్రభుత్వం పట్టనట్టు వ్యవహరిస్తున్నదన్నారు. వాస్తవానికి ఏటా సెప్టెంబరు 30లోగా మహాజన సభ నిర్వహించాల్సి ఉన్నా, ఎవరికీ కనీసం సమాచారం ఇవ్వకపోవడం చూస్తే రైతులపై ప్రభుత్వానికి ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థమవుతున్నదన్నారు. చెరకు అలాగే నియోజకవర్గంలోని ప్రధానమైన బీఎన్ రోడ్డు అధ్వానంగా తయారైనా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. సమస్యలపై ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ప్రజలకు వివరించే లక్ష్యంతో వచ్చే నెల 6 నుంచి నియోజకవర్గంలోని 119 పంచాయతీలలో పర్యటిస్తామని ఆయన ప్రకటించారు. ఈ సందర్భంగా పార్టీ అధిష్ఠానం రూపొందించిన డిజిటల్ బుక్ క్యూ ఆర్ కోడ్‌ను ఆయన విడుదల చేశారు. కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి ఏడువాక సత్యారావు, ఎంపీపీ గాడి కాసు, జడ్పీటీసీ సభ్యుడు దొండా రాంబాబు, వైసీపీ యువజన విభాగం నాయకుడు పుల్లేటి వెంకటేశ్, నాయకులు సిమ్మునాయుడు, పల్లా నరసింగరావు, బైన ఈశ్వరరావు, దేవరపల్లి సత్య, శంకరరావు, గూనూరు రాజు, చందు రాంబాబు పాల్గొన్నారు.

ఒరిగిన స్తంభాలు.. ఆందోళనలో రైతులు



సత్యవరం రహదారి పక్కన ఒరిగిపోయి ప్రమాదకరంగా ఉన్న స్తంభాలు



మాడుగుల రూరల్, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): సత్యవరం-డి.గొటివాడ రహదారిలో విద్యుత్ స్తంభాలు పక్కకు ఒరిగిపోయి ప్రమాదకరంగా మారాయి. వర్షాలు, గాలులకు ఏ క్షణంలో కూలిపోతాయో తెలియని పరిస్థితి ఉంది. ఈ మార్గంలో రాకపోకలు సాగించే వాహనదారులు, పాదచారులు, రైతులు భయపడుతున్నారు. ఈ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద ప్రమాదం పొంచి ఉందని, ప్రజా ప్రతినిధులు స్పందించి వెంటనే విద్యుత్ స్తంభాలు సరిచేసి ప్రమాదాలు జరగకుండా చూడాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఏలేరు కాలువ, ఏపీఐఐసీ రికార్డుల్లో జిరాయితీ భూములను తొలగించాలి

మాకవరపాలెం, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): ఏపీఐఐసీ, ఏలేరు కాలువ రికార్డుల్లో నమోదైన తమ జిరాయితీ భూములను తొలగించాలని రామన్నపాలెం, రాచపల్లి రైతులు కోరుతున్నారు. ఈ రెండు గ్రామాల్లో సుమారు 500 ఎకరాల జిరాయితీ భూములు ఏపీఐఐసీ, ఏలేరు కాలువ అనే పేర్ల మీద నమోదు కావడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. సుమారు పదేళ్లుగా ఈ భూములు ఆన్‌లైన్ చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై పలుమార్లు దరఖాస్తులు చేసినా ఫలితం లేకపోయిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు నెలల కాలంలోనే స్పీకర్ అయ్యన్నపాత్రుడుకు తమ గోడును విన్నవించుకున్నామని, దీనికి ఆయన స్పందించి అక్కడ భూములను సర్వే చేయించి ఆన్‌లైన్ చేయాలని రెవెన్యూ అధికారులకు ఆదేశించారని వారు చెప్పారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తమ భూములను ఆన్‌లైన్ చేయాలని రెండు గ్రామాల రైతులు విజ్ఞప్తి చేశారు.

గిరిజనేతరుల పట్టాలు రద్దు చేయాలి

రోలుగుంట, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): గిరిజనులు సాగు చేసుకుంటున్న భూమిని గిరిజనేతరుల పేర్లపై మార్చిన పట్టాలను తక్షణమే రద్దు చేయాలని పనసలపాడు గిరిజనులు ఆదివారం ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆదివాసీ గిరిజన సంఘం 5వ షెడ్యూల్ సాధన కమిటీ మండల అధ్యక్షుడు టి.కామేశ్వరరావు మాట్లాడుతూ పనసలపాడు రెవెన్యూలో పది గిరిజన కుటుంబాలకు చెందిన నాలుగు ఎకరాల భూమిని, జగనన్న రీ సర్వేలో అప్పటి రెవెన్యూ అధికారులు గిరిజనేతరులతో కుమ్మక్కై అడ్డగోలుగా పట్టాలు జారీ చేశారన్నారు. దీనిపై అప్పట్లోనే జిల్లా కలెక్టర్, ఆర్డీవోకు ఫిర్యాదు చేశామన్నారు. దీంతో క్షేత్రస్థాయిలో పరిశీలించి విచారణ చేపట్టినా గిరిజనులకు న్యాయం జరగలేదన్నారు. దీంతో పీజీఆర్ఎస్‌లో కూడా ఫిర్యాదు చేశామన్నారు. తక్షణమే ఆయా పట్టాలను రద్దు చేసి సాగులో ఉన్న గిరిజనులకు పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక గిరిజనులు పాల్గొన్నారు.



పనసలపాడులో నినాదాలు చేస్తున్న గిరిజనులు

2న జిల్లా స్థాయి ఎడ్ల పరుగు పోటీలు

చీడికాడ, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అప్పలరాజుపురం గ్రామంలో వచ్చే నెల 2న జిల్లా స్థాయి ఎడ్ల పరుగు పోటీలు నిర్వహిస్తామని సర్పంచ్ అప్పలనాయుడు తెలిపారు. నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా ఆ రోజు మధ్యాహ్నం భారీ అన్నసమారాధన జరుగుతుందన్నారు. సాయంత్రం కోలాటాలతో పాటు ఎడ్ల పరుగు పోటీలు ఏర్పాటు చేసినట్టు చెప్పారు. మొదటి ఏడు స్థానాల్లో నిలిచిన వారికి నగదు బహుమతులు అందిస్తామని ఆయన చెప్పారు.

వైసీపీ డిజిటల్ బుక్ ఆవిష్కరణ

నర్సీపట్నం, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): నియోజవర్గంలో వేధింపులు, అన్యాయానికి గురైన కార్యకర్తల వివరాలు డిజిట్ బుక్‌లో నమోదు చేయాలని మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేశ్ సూచించారు. ఈ మేరకు ఆదివారం నియోజకవర్గ పరిశీలకుడు చిక్కాల రామారావుతో కలిసి డిజటల్ బుక్‌ను ఆవిష్కరించారు. అనంతరం అన్యాయానికి గురైన కార్యకర్తల వివరాలు ప్రదర్శించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రుత్తల ఎర్రాపాత్రుడు, జడ్పీటీసీ సభ్యుడు గిరిబాబు, ఎంపీపీ సర్వం, పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

రోలుగుంట, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్టు ఎంపీడీవో నాగేశ్వరరావు తెలిపారు. ఉదయం 11 గంటలకు ప్రారంభమయ్యే ఈ సమావేశానికి 24 పంచాయతీల ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు విధిగా హాజరుకావాలని కోరారు. అన్ని శాఖల అధికారులు నివేదికలతో రావాలని సూచించారు.

8 నుంచి జాతీయ స్థాయి స్త్రీ, పురుషుల టెన్నికాయిట్ పోటీలు

అనకాపల్లి టౌన్, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): ఉత్తర ప్రదేశ్‌లోని నోయిడా యూనివర్సిటీలో వచ్చే నెల ఎనిమిదో తేదీ నుంచి 12వ తేదీ వరకు 49వ జాతీయ సీనియర్ స్త్రీ, పురుషుల టెన్నికాయిట్ పోటీలు నిర్వహించనున్నట్టు జాతీయ టెన్నికాయిట్ అసోసియేషన్ టెక్నికల్ కమిటీ ఛైర్మన్ కేఎన్‌వీ సత్యనారాయణ తెలిపారు. ఆదివారం ఇక్కడ విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఈ పోటీల్లో దేశంలోని అన్ని రాష్ట్రాల నుంచి క్రీడాకారులు తలపడనున్నారన్నారు. జాతీయ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు ఆధార్ కార్డు, నాలుగు పాస్ పోర్టుసైజు ఫొటోలు, నివాస ధ్రువపత్రం విధిగా ఆన్‌లైన్ చేయాలన్నారు. ఈ ఆంధ్రప్రదేశ్ స్త్రీ, పురుషుల జట్లకు శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. స్త్రీలకు విజయనగరం జిల్లా చీపురుపల్లిలో కోచ్ శశి (రామారావు), పురుషులకు కాకినాడ జిల్లా మండపేటలో కె.రమేశ్ శిక్షణ ఇస్తున్నట్టు ఆయన వివరించారు.